




www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 12 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 53 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## సరిహద్దుల్లో సాధారణ పరిస్థితులు



# పీవోకేను తిరిగి ఇవ్వాల్సిందే..

**ఉగ్రవాదులను భారత్‌కు అప్పగించాలి**
**ఇవి జరిగితేనే పాకిస్థాన్‌తో చర్చలు**
**మాపై దాడి జరిగితే.. తీవ్రంగా స్పందిస్తాం**
**మాకు ఎలాంటి మధ్యవర్తిత్వం అక్కర్లేదు**
**అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్‌కు మోదీ స్పష్టం చేసినట్లు సీఎన్ఎన్, ఇండియాటుడే కథనాలు**
**ఇంటెలిజెన్స్ హెచ్చరికలతోనే మోదీకి వాన్స్ ఫోన్**
**వైట్‌హౌస్ వర్గాలను ఉటంకించిన సీఎన్ఎన్**
**ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించిన మోదీ**
**పాక్ నుంచి బుల్లెట్లొస్తే శతఘ్నులతో బదులు!**
**కాల్పుల విరమణ ఉల్లంఘన జరిగితే**
**ఆర్మీ చీఫ్‌కు సర్వాధికారాలు ఇస్తూ ఆదేశాలు**



న్యూఢిల్లీ, మే 11: పాక్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే)ను భారత్‌కు తిరిగి ఇవ్వాల్సిందేనని.. చర్చలకు ఇదే ప్రధానమని ప్రధాని మోదీ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌కు తేల్చిచెప్పినట్లు తెలిసింది. పాకిస్థాన్ తమకు ఉగ్రవాదులను అప్పగించాల్సిందేనని స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ మేరకు శనివారం ఉదయం జేడీ వాన్స్, మోదీ మధ్య జరిగిన ఫోన్ సంభాషణ వివరాలతో సీఎన్ఎన్, ఇండియాటుడే టీవీ కథనాలను ప్రచురించాయి. "పీవోకేను తిరిగి తీసుకోవడం మా ప్రాథమ్యం. కశ్మీర్‌పై మాకు స్పష్టత ఉంది. ఈ విషయంలో మాకు ఎలాంటి మధ్యవర్తిత్వం అవసరం లేదు" అని వ్యాఖ్యానించినట్లు ఆ కథనాలు తెలిపాయి. అయితే.. మోదీకి జేడీ వాన్స్ ఫోన్ చేయడానికి బలమైన కారణాలున్నట్లు సీఎన్ఎన్ మరో కథనంలో తెలిపింది.

## కాల్పుల విరమణను ట్రంప్

# ప్రకటించడమేంటి

### పార్లమెంటు ప్రత్యేక సమావేశం నిర్వహించండి
### ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చ అవసరం
### ప్రధాని మోదీకి రాహుల్‌గాంధీ, ఖర్గే లేఖలు



న్యూఢిల్లీ, మే 11 : భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందంపై రెండు దేశాల కన్నా ముందు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన చేయడాన్ని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ తప్పుబట్టింది. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణ ఒప్పందం, ట్రంప్ ప్రకటన తదితర అంశాలపై చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కోరింది. ఈ మేరకు ఆదివారం ప్రధాని మోదీకి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ఖర్గే లేఖలు రాశారు. "పార్లమెంట్

# ఈఏపీసెట్ ఫలితాలు విడుదల..




హైదరాబాద్: తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో ఫలితాలు విడుదల చేశారు. అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్‌తోపాటు ఇంజినీరింగ్ విద్యార్థుల ర్యాంకులను ప్రకటించారు. అభ్యర్థులు తమ ఫలితాలను %ఝుజూఎవ్.స్త్రఎష్ట్రవ.ఖఎ.ఱఅ%/వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. కాగా, ఈసారి ఫలితాలు నేరుగా విద్యార్థుల సెల్‌ఫోన్‌కే వచ్చేలా ఏర్పాటు చేశారు. ఇంజినీరింగ్, ఫార్మ, అగ్రికల్చర్ కోర్సుల్లో సీట్ల భర్తీ కోసం టీజీఎప్‌సెట్ పరీక్షను నిర్వహించారు. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ఎంట్రెన్స్ పరీక్షలు పూర్తవగా, మే 2 నుంచి 4 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలు నిర్వహించారు. అగ్రికల్చర్ విభాగంలో 81,198 మంది, ఇంజినీరింగ్ విభాగంలో 2,07,190 మంది విద్యార్థులు హాజరయ్యారు.

# పాక్‌కు భారీ నష్టం

**35-40 మంది సైనికుల మృతి..**
**100 మందికి పైగా ఉగ్రవాదులు హతం**
**ఉగ్రవాదుల ఏరివేత, సూత్రధారుల ఊచకోతే లక్ష్యాలుగా ఆపరేషన్ సిందూర్.. వాటిని సాధించాం**
**దుస్సాహసాలకుపాల్పడితే భారీ మూల్యం తప్పదు**
**మీడియా సమావేశంలో డీజీఎంవో రాఘవ్ ఘయ్**
**యుద్ధంలో నష్టాలూభాగమే.. మన పైలట్లు తిరిగొచ్చారు**
**డీజీఏవో ఎయిర్ మార్షల్ ఏకే భార్తీ వ్యాఖ్యలు**
**పాక్ విమానాలు కొన్ని కచ్చితంగా కూలాయని స్పష్టీకరణ**
**కరాచీ సహా.. భూమ్మీద, సముద్రంలో ఎంపిక చేసిన లక్ష్యాలపై దాడికి అరేబియా సంద్రంలో యుద్ధనౌకలు**
**పాక్ నేవీ హార్బర్‌కే పరిమితమైంది: వైస్ అడ్మిరల్ ప్రమోద్**

న్యూఢిల్లీ, మే 11: ఏ లక్ష్యాలను ఉద్దేశించి 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టామో వాటిని సాధించామని మన త్రివిధ దళాల అధికారులు తెలిపారు. అత్యంత అధునాతనమైన సాంకేతికతతో కూడిన పాక్ యుద్ధవిమానాలను కూల్చేయడం, ఆ దేశ రాజధాని ఇస్లామాబాద్‌కు సమీపంలో ఉన్నవాటితో సహా పలు కీలక సైనిక స్థావరాలను ధ్వంసం చేయడం ద్వారా పాకిస్థాన్‌కు భారీ నష్టం చేకూర్చామని వారు వెల్లడించారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో) లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘయ్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎయిర్ ఆపరేషన్స్ (డీజీఏవో) ఎయిర్ మార్షల్ అవధేష్ కుమార్ భార్తీ, డైరెక్టర్ జనరల్ ఆఫ్ నేవల్ ఆపరేషన్స్ వైస్ అడ్మిరల్ ఏఎన్ ప్రమోద్, మేజర్ జనరల్ ఎస్ఎస్ శారద.. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన వివరాలను ఆదివారం మీడియాకు వెల్లడించారు. అనంతరం భారత సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని




# బీజేపీ బీసీలకు వ్యతిరేకం: పొన్నం

హైదరాబాద్, మే 11 (: బీసీలకు బీజేపీ ఎప్పుడూ అన్యాయమే చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఆ పార్టీలో అధికార పదవుల్లో బీసీలకు అవకాశం కల్పించని బీజేపీ.. గతంలో కులగణనకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో అఫిడవిట్ సమర్పించిందన్నారు. బీసీల విషయంలో కాంగ్రెస్‌పై బీజేపీ నేత లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని ఆదివారం ఒక ప్రకటనలో ఆయన డిమాండ్ చేశారు. బీసీ సంఘాలు, సంస్థలు, మేధావులు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణనను ప్రశంసిస్తుండగా బీజేపీ నాయకులు మాత్రం కాళ్లల్లో కట్టె పెట్టి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.



# బ్రహ్మోస్త్రం ధాటికి బెంబేలు

### పాక్ ఎయిర్‌ఫోర్స్ హెడ్‌క్వార్టర్స్ సర్వనాశనం
### 90 నిమిషాల్లో 10 వైమానిక స్థావరాలు నేలమట్టం



# బ్రహ్మోస్త్రం ధాటికి బెంబేలు

బ్రహ్మోస్త్రం ఎంత పనిచేసింది..? అదెంత తిరుగులేని అస్త్రమో రామాయణ, మహాభారతాల్లో చదివాం. కానీ భారత్.. రష్యాతో కలిసి రూపొందించిన బ్రహ్మోస్ క్షిపణి ఇప్పుడు పాకిస్థాన్ పాలిట బ్రహ్మోస్త్రమై.. దాని సైనిక పాటవాన్ని బదాబదలు చేసింది. ఉగ్ర దాడులతో పేట్రేగుతున్న దాయాదిని కాళ్లబేరానికి తీసుకొచ్చింది. తనంత తాను కాల్పుల విరమణకు ప్రాధేయపడేలా చేసింది. తెరవెనుక ఏం జరిగింది..? పహల్గాంలో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా భారత్ ప్రారంభించిన 'ఆపరేషన్ సిందూర్' మూడ్రోజులకే ఎలా ముగిసింది..? టర్కీ ఇచ్చిన డ్రోన్లు, క్షిపణులు, చైనా ఇచ్చిన జేఎఫ్-17 యుద్ధవిమానాలు, అమెరికా నుంచి కొన్న ఎఫ్-16 ఫైటర్లతో దాడులు చేసిన పాకిస్థాన్.. ఇంత తక్కువ వ్యవధిలోనే ఎందుకు శరణుజొచ్చింది..? శనివారం భీకర దాడులకు దిగుతామని భీషణ ప్రతిజ్ఞచేసిన పాక్ సైన్యాధికారులు తోకముడిచి కాల్పులు విరమిద్దామంటూ ఇండియాను వేడుకోవడానికి కారణమేంటి? ఈ ద్వైపాక్షిక సమరంతో తమకు సంబంధం లేదన్న అమెరికా.. ఆకస్మికంగా యుద్ధవిరమణకు ప్రయత్నాలు సాగించడానికి ప్రేరేపించింది ఏమిటి? ఇవి అందరి మెదళ్లనూ తొలుస్తున్న ప్రశ్నలు. వీటన్నిటికీ ఏకైక సమాధానం బ్రహ్మోస్త్రమే!

భారత్ ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ ఉగ్ర, సైనిక స్థావరాలను నేలమట్టం చేశాయి. 'ఆపరేషన్ సిందూర్' ఏడో తేదీ (మంగళవారం) మొదలైంది. ఆ రోజు అర్ధరాత్రి దాటిన తర్వాత పాక్, పాక్ ఆక్రమిత కశ్మీరు (పీవోకే)ల్లోని లష్కరే తోయిబా, జైషే మహ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేసింది. కీలక నేతలు సహా 150 మందికిపైగా ఉగ్రవాదులు హతమైనట్లు తెలుస్తోంది. మరో 70 మంది గాయపడ్డారు. కేవలం 25 నిమిషాల ఆ ఆపరేషన్ కేవలం ఉగ్ర స్థావరాలకే పరిమితమైంది. అయినా భారీ ప్రాణ, ఆస్తి నష్టం జరగడంతో 8వ తేదీ అర్ధరాత్రి తర్వాత పాక్ సైన్యం ప్రతీకారంగా భారతీయ సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడికి విఫల యత్నం చేసింది. ఇది ముందే ఊహించి సర్వసన్నద్ధంగా ఉన్న భారత సైన్యం.. ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ సాయంతో వాటన్నిటినీ నేలకూల్చింది. లాహోర్, సియాల్‌కోట్ సహా పాకిస్థాన్‌కు చెందిన తొమ్మిది ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను సర్వనాశనం చేసింది.

%+ఎఖ.యజూస్త్ర

%కరాచీ పోర్టుపైనా విరుచుకుపడింది. 12 భారీ నౌకలను ధ్వంసం చేసి పాక్‌ను చావుదెబ్బ తీసింది దీంతో గురువారం పాక్ మరింత రెచ్చిపోయింది. సుమారు 400 టర్కీ డ్రోన్లతో 36 భారతీయ నగరాల్లోని సైనిక శిబిరాలపై దాడులకు యత్నించింది. సుఖోయ్, మిగ్ యుద్ధవిమానాల స్థావరమైన సిర్సా ఎయిర్ స్టేషన్‌పై ఖండాంతర క్షిపణిని ప్రయోగించింది. దానిని భారత్ ఎస్-400 రక్షణ వ్యవస్థ నిర్వీర్యం చేసింది.

అయితే దీనిని ప్రధాని మోదీ తీవ్రంగా పరిగణించారు. పాక్ వైమానిక స్థావరాలన్నిటినీ నేలమట్టం చేయాలని సైన్యాన్ని ఆదేశించారు. ఆయన నిర్దేశంతో 10వ తేదీన భారత సైన్యం నిర్ణయాత్మక దాడికి దిగింది. సుదూర లక్ష్యాలను ఛేదించే బ్రహ్మోస్ క్షిపణులతో రాఫెల్స్ పాక్ గగనతలంలోకి దూసుకెళ్లాయి. ఆ దేశవ్యాప్తంగా పది కీలక వైమానిక స్థావరాలను సర్వనాశనం చేశాయి. వీటిలో ఇస్లామాబాద్‌కు 10 కిలోమీటర్ల దూరంలో.. రావల్పిండి పాక్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ సమీపాన ఉన్న నూర్ ఖాన్ ఎయిర్‌బేస్ కీలకమైనది. ఇది సమూలంగా నాశనమైందని 'న్యూయార్క్ టైమ్స్' తన కథనంలో పేర్కొంది. అలాగే పాక్ యుద్ధవిమానాలకు నిలయమైన రఫికీ స్థావరం కూడా నేలమట్టమైనట్లు తెలిపింది. రాఫెల్ ఫైటర్లకు అమర్చిన బ్రహ్మోస్ క్షిపణులు.. హ్యామర్, స్కాల్ప్ మిస్సైళ్ల తోడ్పాటుతో కేవలం 90 నిమిషాల్లో ఈ రెంటితోపాటు పంజాబ్‌లోని మురీద్, సియాల్‌కోట్, పస్రూర్, సర్గోధా.. సింధ్‌లోని సుక్కూర్, జాకోబోబాద్ (సింధ్), కరాచీ సమీపంలోని భొలోరీ, పీవోకేలోని స్కర్దూ ఎయిర్‌బేసలలో బీభత్సం సృష్టించాయి. రన్‌వేల ఆనవాళ్లు కూడా కనబడనంతగా ధ్వంసం చేసేశాయి. పాక్ సేనలకు గగనతల సంబంధాలను తెంచేశాయి. అలాగే శత్రువుల క్షిపణులు, ఫైటర్లను పసిగట్టే పంజాబ్ చునియాన్‌లోని రాడార్ కేంద్రాన్ని కూడా నేలమట్టంచేశాయి. గతంలో యుద్ధాల సమయంలో కూడా ఇంత అసాధారణ రీతిలో భారత్ దాడిచేయలేదు. దీంతో పాక్ నేతలు బెంబేలెత్తారు. సైన్యాధికారులు కూడా స్థైర్యం కోల్పోయారు. ఈ వైమానిక స్థావరాలన్నీ పాక్ సేనలకు ఆయువుపట్టులాంటివే. మురీద్ ఎయిర్‌బేసలోనే దాని క్షిపణులన్నీ ఉంటాయి. ఇక్కడే ఫైటర్ పైలట్ల శిక్షణ కేంద్రం కూడా ఉంది. ఫైటర్ షెల్టర్లు, రన్‌వే, తదితర మౌలిక వసతులన్నీ నాశనమయ్యాయి. దీంతో భారత్‌కు వ్యతిరేకంగా వైమానిక దాడులకు దిగే సామర్థ్యం పాక్ కోల్పోయింది.

సర్గోధా బేస్ ధ్వంసం కచ్చితంగా వ్యూహాత్మక మాస్టర్‌స్ట్రోకేనని అంటున్నారు. ఎందుకంటే ఇక్కడే పాక్ కంబాట్ కమాండర్స్ స్కూలు, న్యూక్లియర్ డెలివరీ ప్లాట్‌ఫాంలు, ఎలెట్ స్క్వాడ్రన్లకు నిలయం. వీటి నాశనంతో పాక్ కమాండ్ అండ్ కంట్రోల్ స్ట్రక్చర్‌ను బలహీనపరచింది. స్కర్దూ స్థావరం ఉత్తరాన నియంత్రణ రేఖ వెంబడి పాక్‌కు నిఘా కేంద్రం.

సుక్కూర్ బేస్ దక్షిణాన ఎయిర్ కారిడార్. సింధ్, బలూచిస్థాన్‌లలో బలగాలు, ఆయుధాల రవాణాకు ముఖ్యమైన స్థావరం. భొలోరీ స్థావరం నేలమట్టం కావడంతో కరాచీ రేవుపై అవలీలగా దాడులు చేసే వెసులుబాటు ఏర్పడింది.

పాక్ రాజధాని ఇస్లామాబాద్‌కు సమీపంలో ఉన్న నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్ పాక్ మిలిటరీ కీలక రవాణా హబ్‌లలో ఒకటి. యుద్ధవిమానాలకు ఇంధనం నింపే కేంద్రం. యుద్ధ సమయాల్లో పాక్ ఎయిర్‌ఫోర్స్ అధిపతులకు, ఆపరేషన్ యూనిట్లతో సంధానపరిచే స్థావరమిది. రఫికీ ఎయిర్‌బేసలోనే పాక్ ఫ్రంట్‌లైన్ ఫైటర్ జెట్లన్నీ ఉంటాయి. దీనికి కూతవేటు దూరంలోనే పాక్ అణ్వస్త్రాలను సంరక్షించే స్ట్రాటజిక్ ప్లాన్స్ డివిజన్ హెడ్‌క్వార్టర్స్ ఉంది.

అమెరికా, పాక్ నేతల్లో కలవరం..

రఫికీ, నూర్‌ఖాన్ ఎయిర్ బేస్‌లను ఎప్పుడైతే బ్రహ్మోస్ క్షిపణులు నాశనం చేశాయో.. అమెరికా కలవరం ఒక్కసారిగా పతాకస్థాయికి చేరిందని న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. తదుపరి దాడిలో భారత్ తమ అణు కమాండ్-కంట్రోల్ మౌలిక వసతులను టార్గెట్ చేయబోతోందని పాక్ రక్షణ నెట్‌వర్క్‌లు కూడా హడావుడిగా పరస్పరం పెద్దఎత్తున హైఅలర్ట్ సందేశాలు పంపుకోవడాన్ని భారత నిఘా సంస్థలు గుర్తించాయి. ఇదే సమయంలో పాక్ నాయకత్వం అత్యవసర జోక్యానికి అమెరికాను అభ్యర్థించింది. ఎప్పుడైతే వ్యూహాత్మక అణు కేంద్రాలపై భారత్ దాడిచేసి చేజిక్కించుకోనుందన్న సమాచారం రాగానే అమెరికా అప్రమత్తమైంది. అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాలతో ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రుబియో.. శుక్రవారం వేకువఝామున నేరుగా పాక్ ఆర్మీ చీఫ్ మునీర్‌తో ఫోన్లో మాట్లాడారు. ఎందుకంటే పాక్ ప్రధాని షరీఫ్ మాటలను ఆయన లక్ష్యపెట్టడం లేదు. తక్షణమే వెనక్కి తగ్గాలని, కాల్పుల విరమణకు అంగీకరించాలని.. లేదంటే శనివారం భారత్ మరింత భీకరంగా దాడిచేస్తుందని.. పాక్ అణ్వస్త్ర కేంద్రాలన్నిటినీ చేజిక్కించుకుంటుందని రుబియో హెచ్చరించారు. విధిలేక మునీర్ ఇందుకు అంగీకరించారు. అయితే నేరుగా పాక్ పాలకులతో గానీ, సైన్యాధిపతులతో గానీ చర్చించేందుకు భారత నాయకత్వం ససేమిరా అన్నది. కాల్పుల విరమణపై డీజీఎంవో స్థాయిలోనే మాట్లాడుకోవాలని.. పాక్ పాలకులతో తాము మాట్లాడేందుకు ఏమీ లేదని తెగేసి చెప్పింది. మున్ముందు ఒక్క ఉగ్ర దాడి జరిగినా దానిని యుద్ధ చర్యగానే పరిగణిస్తామని.. ఇలాగే తీవ్ర స్థాయిలో దాడులు చేస్తామని తేల్చిచెప్పింది. దరిమిలా మునీర్ తన డీజీఎంవో మేజర్ జనరల్ కాషిఫ్ అబ్దుల్లాను రంగంలోకి దించారు. ఆయన మధ్యాహ్నం 3.35 గంటలకు భారత డీజీఎంవో లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘయితో హాట్‌లైన్లో మాట్లాడారు. తక్షణమే కాల్పులు విరమిద్దామని ప్రతిపాదించారు. అయితే సోమవారం పూర్తిస్థాయిలో చర్చలు జరుపుదామని.. దానికి ముందు రెండ్రోజులు కాల్పుల విరమణ పాటిద్దామని రాజీవ్ స్పష్టంచేశారు. అందుకు పాక్ అంగీకరించడంతో దాడులు ఆగాయని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ కూడా ధ్రువీకరించారు. మరోవైపు.. సోమవారం నాటి కీలక భేటీలో కాల్పుల విరమణ షరతులపై డీజీఎంవోలు చర్చించనున్నారు.

జైషే హెడ్‌క్వార్టర్స్‌పైనా బ్రహ్మోస్ దాడి!

'ఆపరేషన్ సింధూర్' తొలి రోజు కూడా భారత్ బ్రహ్మోస్ క్షిపణులను ప్రయోగించిందా? భారత్-పాక్ సరిహద్దులోని బికనీర్‌లోని ఓ మారుమూల ప్రాంతంలో బ్రహ్మోస్ బూస్టర్ అవశేషం కనిపించడం దీనికి బలం చేకూరుస్తోంది. ఇది పాక్ బలగాలు, పాలకులను మరింత కలవరానికి గురిచేస్తోంది. ఎందుకంటే ఉగ్రవాద స్థావరాలపైనా బ్రహ్మస్త్రాలను ప్రయోగిస్తే వాటి ఆనవాళ్లయినా కనిపించనంతగా నాశనమైపోతాయి. ఏడో తేదీ అర్ధరాత్రి పాక్, పాక్ ఆక్రమిత కశ్మీరుల్లోని లష్కరే తోయిబా, జైషే మహ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్ర స్థావరాలపై భారత్ దాడులు చేసింది. ఈ దాడుల్లో దాదాపు 150 మంది టెర్రరిస్టులు హతమైనట్లు రక్షణ వర్గాలు వెల్లడించాయి. దాడులు చేసిన వాటిలో పంజాబ్‌లోని బహావల్‌పూర్ కూడా ఉంది. అంతర్జాతీయ ఉగ్రవాది మసూద్ ఆజార్ సారథ్యంలోని జైషే మహమ్మద్ ప్రధాన స్థావరం ఇక్కడే ఉంది. అతడి కీలక బంధువులంతా ఈ దాడిలో చనిపోయారు. బ్రహ్మోసతోనే ఈ దాడి చేసినట్లు తెలుస్తోంది. బికనీర్ సమీపాన మిస్సైల్ బూస్టర్, నోస్‌క్యాప్ శిథిలాలు లభించడంతో ఈ అంచనాకు వచ్చారు.

అణ్వస్త్రాల కోసం కమాండ్ కంట్రోల్ స్ట్రక్చర్

పాకిస్థాన్ తన అణ్వస్త్రాల నిర్వహణ-అజమాయిషీ కోసం కమాండ్ అండ్ కంట్రోల్ స్ట్రక్చర్‌ను ఏర్పాటుచేసుకుంది. ఇది మూడంచెలు.. నేషనల్ కమాండ్ అథారిటీ (ఎన్‌సీఏ), స్ట్రాటజిక్ ప్లాన్స్ డివిజన్ (ఎస్‌పీడీ), స్ట్రాటజిక్ ఫోర్స్ కమాండ్స్ (ఎస్‌ఎఫసీ)గా ఉంటుంది. ప్రధాని సారథ్యంలో ఎన్‌సీఏ ఉంటుంది. జాతీయ అణువిధానం రూపకల్పన, అణ్వస్త్రాల ప్రయోగ అధికారం అప్పగింత జారీ దీని బాధ్యతలు. బ్రహ్మోస్ దాడులతో బెంబేలెత్తిన ప్రధాని షరీఫ్ శనివారం ఎన్‌సీఏ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు కూడా. అయితే భారత్‌పై అణ్వస్త్రాలు ప్రయోగిస్తామని ఆయన మంత్రులు కొందరు ఇటీవల పదే పదే మేకపోతు గాంభీర్యంతో చేసిన వ్యాఖ్యలను ప్రజలెవరూ పట్టించుకోలేదు. దీంతో ఎన్‌సీఏ భేటీకి పెద్దగా ప్రాధాన్యం లేకుండా పోయింది.

# పాక్‌కు భారీ నష్టం

పాక్ చేసిన దాడులను ఎలా తిప్పికొట్టిందీ వివరించారు. "చొరబాటుదారులను, ఉగ్రవాదులను, ఉగ్రదాడుల వెనుక సూత్రధారులను శిక్షించడం, వారి స్థావరాలను ధ్వంసం చేయాలన్న స్పష్టమైన సైనిక లక్ష్యంతోనే ఆపరేషన్ సిందూర్‌ను రూపొందించాం" అని డీజీఎంవో రాజీవ్ ఘయ్ స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాక్, పీవోకేలోని తొమ్మిది కీలక ఉగ్రస్థావరాలను గుర్తించి.. వాటిపై అత్యంత కచ్చితమైన దాడులు నిర్వహించామని..

%టస్త్ర.యజూస్త్ర

%ఐసీ 814 విమానం హైజాక్, పుల్వామా దాడి వంటివాటికి పాల్పడిన యూసుఫ్ అజర్, అబ్దుల్ మాలిక్ రవూఫ్, ముదసిర్ అహ్మద్ తదితర 100 మందికిపైగా పాకిస్థానీ ఉగ్రవాదులు ఈ ఆపరేషన్‌లో హతమయ్యారని ఆయన తెలిపారు.

తాము గుర్తించిన ఉగ్ర క్యాంపుల్లో కొన్నింటిని.. ఉగ్రవాదులు అప్పటికే భయంతో ఖాళీ చేశారని ఘయ్ తెలిపారు. 'మే 7వ తేదీన చేపట్టిన ఆపరేషన్‌లో ఉగ్రవాదులు, వారి మౌలిక సదుపాయాలే మాలక్ష్యం. అంతే తప్ప పాకిస్థానీ పౌరులు, ఆ దేశ సైనిక స్థావరాలు కాదు. మా లక్ష్యాలను మేం కచ్చితంగా సాధించాం. కానీ.. ఆ తర్వాత పాకిస్థానీ డ్రోన్లు మన మిలటరీ ఏరియాలను, పౌరులను లక్ష్యంగా చేసుకుని దాడులకు దిగాయి. వాటిని విజయవంతంగా కూల్చేశాం" అని వివరించారు. నియంత్రణ రేఖ వెంబడి గ్రామాలను, పౌరులను, గురుద్వారాల వంటి మతపరమైన ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ చేసిన దాడుల్లో కొందరు అమాయకులు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. అదే సమయంలో.. భారత సైన్యం జరిపిన ఎదురుకాల్పుల్లో పాక్ ఆర్మీకి చెందిన 35-40 మంది సిబ్బంది చనిపోయినట్టు తెలిపారు. డ్రోన్లు, క్షిపణులతో మన సైనిక స్థావరాలపై దాడికి పాక్ చేసిన యత్నాల్ని.. దీటుగా తిప్పికొట్టామని స్పష్టం చేశారు. ఇకపై పాక్ ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే అందుకు భారీ మూల్యాన్ని చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ యుద్ధంలో భారతదేశం అపారమైన సంయమనాన్ని పాటించిందని.. మన చర్యలు స్పష్టమైన లక్ష్యాలతో, తూచినట్టు, ఉద్రిక్తతలను పెంచని విధంగా ఉన్నాయని ఆయన తేల్చిచెప్పారు. భారత సార్వభౌమాధికారానికి, ప్రాదేశిక సమగ్రతకు, పౌరుల భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లినా తిప్పికొడతామని హెచ్చరించారు. యుద్ధాన్ని ఆపే మార్గం చూడాలంటూ పాకిస్థానీ డీజీఎంవో నుంచి తనకు శనివారం మధ్యాహ్నం ఫోన్ వచ్చిందని రాఘవ్ ఘయ్ తెలిపారు. అయితే.. కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత కూడా పాకిస్థాన్ ఆర్మీ ఎల్‌వోసీ వెంబడి కాల్పులు తిరిగి మొదలుపెట్టిందని, డ్రోన్లనూ ప్రయోగిస్తోందని ధ్వజమెత్తారు. పాక్ ఉల్లంఘనలకు దీటుగా జవాబు చెప్పేందుకు సైన్యాధ్యక్షుడు తమకు అన్ని అధికారాలూ ఇచ్చాని ఆయన స్పష్టం చేశారు. సీజ్‌ఫైర్ ఉల్లంఘనపై తాను పాక్ డీజీఎంవోకు హాట్‌లైన్ సందేశాన్ని పంపానని.. మరోసారి ఇలాంటివి జరిగితే తీవ్ర ప్రతిదాడులకు దిగుతామని హెచ్చరించానని తెలిపారు. అలాగే.. ఈ యుద్ధంలో అమరులైన ఐదుగురు జవాన్లకు నివాళులు అర్పిస్తున్నానని డీజీఎంవో ఘయ్ పేర్కొన్నారు.

ఇప్పుడే చెప్పలేను..

పాకిస్థాన్‌కు చెందిన ఎన్ని విమానాలను భారత్ కూల్చేసిందన్న ప్రశ్నకు సమాధానమిచ్చేందుకు.. డీజీఏవో ఏకే భార్తీ నిరాకరించారు. కచ్చితంగా కొన్ని విమానాలను నేలకూల్చామన్న ఆయన.. సంఖ్యను వెల్లడించడానికి తిరస్కరించారు. పాక్ విమానాలు ఎన్నింటిని కూల్చిందీ తనవద్ద నంబర్లు ఉన్నా.. వాటిని రుజువుచేసే సాంకేతిక ఆధారాలను సేకరిస్తున్నామని, కాబట్టి ఈ దశలో తాను సంఖ్యలను చెప్పలేనని వివరించారు. భారత యుద్ధవిమానాలను పాక్ కూల్చేసిందంటూ పాశ్చాత్య మీడియాలో వస్తున్న వార్తల గురించి ప్రస్తావించగా.. "మనం యుద్ధంలో ఉన్నాం. యుద్ధంలో నష్టాలు కూడా భాగమే" అని జవాబిచ్చారు. ఎన్ని విమానాలు కూలాయి? ఏ ప్లాట్‌ఫామ్‌లను కోల్పోయాం వంటి వివరాలపై ఈ సమయంలో తానేమీ మాట్లాడదల్చుకోవట్లేదని.. ఎందుకంటే ఈ దశలో ఏదైనా మాట్లాడితే అది శత్రువులకు అనుకూలంగా మారుతుందని అన్నారు. "అయినా మీరు అడగాల్సిన ప్రశ్న.. 'ఉగ్రవాద శిబిరాలను నాశనం చేయాలన్న లక్ష్యాన్ని మనం సాధించామా?' అని. దానికి సమాధానం.. అవును" అని ఆయన పేర్కొన్నారు. "ఏదేమైనా నేను చెప్పేది ఒక్కటే. మనం ఎంచుకున్న లక్ష్యాలను సాధించాం. మన పైలట్లందరూ సురక్షితంగా వెనక్కి తిరిగొచ్చారు" అని ఆయన వివరణ ఇచ్చారు.

కరాచీ సహా..

ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా ఉగ్రస్థావరాలపై క్షిపణి దాడులు జరుగుతున్న సమయంలో మన నౌకాదళం అరేబియా సముద్రంలో యుద్ధనౌకలను మోహరించడంతో.. పాకిస్థాన్ నేవీ హార్బర్‌కే పరిమితమైందని వైస్ అడ్మిరల్ ఏఎన్ ప్రమోద్ తెలిపారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేసిన దాడుల్లో నౌకాదళం పాత్ర గురించి నేవీ వెల్లడించడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఆదివారంనాటి మీడియా సమావేశంలో మాట్లాడిన వైస్ అడ్మిరల్ ఏఎన్ ప్రమోద్.. ఆ వివరాలను వెల్లడించారు. పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన 96 గంటల్లోనే.. అరేబియా సముద్రంలో నేవీ క్యారియర్ బ్యాటిల్ గ్రూప్స్, జలాంతర్గాములు తదితరాలను పూర్తి యుద్ధ సన్నద్ధతతో మోహరించామని ఆయన వివరించారు. కరాచీ సహా.. సముద్రంలో, భూమ్మీద ఎంపిక చేసిన లక్ష్యాలపై దాడి చేయడానికి పూర్తి సన్నద్ధతతో, సామర్థ్యంతో నౌకాదళాన్ని సముద్రంలో మోహరించినట్టు తెలిపారు. దీంతో పాకిస్థానీ నౌకదాళ, వాయుసేన విభాగాలు ఆత్మరక్షణలో పడ్డాయని, హార్బర్లలోను, తీరానికి చేరువలో ఉండిపోయాయని.. తాము వాటిని నిరంతరం పరిశీలించామని చెప్పారు.

# పీవోకేను తిరిగి ఇవ్వాల్సిందే..

శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు భారత్-పాక్‌ల మధ్య పోరు తీవ్రమైంది" అంటూ అత్యంత కీలకమైన హెచ్చరికలను ఇంటెలిజెన్స్ వర్గాలు వైట్‌హౌసకు అందజేసినట్లు పేర్కొంది. అయితే.. ఇంటెలిజెన్స్ హెచ్చరికల్లోని ముఖ్యాంశాలను మాత్రం ఆ వర్గాలు వెల్లడించలేదని వివరించింది. ఆ వెంటనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉపాధ్యక్షుడు వాన్స్, జాతీయ భద్రత సలహాదారు, విదేశాంగ మంత్రి మార్కో రూబియో, వైట్‌హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ సూసీ వైల్స్ భారత్-పాక్ ఉద్రిక్తతలను తక్షణం నిలువరించాల్సిన అవసరం ఉందని భావించినట్లు వెల్లడించింది. ఆ మేరకు వైట్‌హౌస్ తీసుకున్న నిర్ణయంతో వాన్స్ వెంటనే(శనివారం ఉదయం) ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేసినట్లు స్పష్టం చేసింది. వాన్స్ పర్యటన సందర్భంలోనే పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే..! వాన్స్‌తో ఫోన్ సంభాషణలో భాగంగా ప్రధాని మోదీ.. పీవోకే, ఉగ్రవాదుల అప్పగింతపై ప్రపంచం.. ప్రత్యేకించి పాకిస్థాన్ అంగీకరించాలని అన్నట్లు సీఎన్ఎన్, ఇండియాటుడే కథనాలు తెలిపాయి. ఒకవేళ పాక్ మళ్లీ కాల్పులు జరిపితే.. భారత్ స్పందన తీవ్రంగా ఉంటుందని తేల్చిచెప్పినట్లు వివరించాయి.

%భారత్-పాక్ మధ్య చర్చలు ప్రధాని స్థాయిలోనో.. జాతీయ భద్రత సలహాదారుల స్థాయిలోనో జరగవని, మిలటరీ ఆపరేషన్ల డైరెక్టర్ జనరల్స్(డీజీఎంవో) స్థాయిలో చోటుచేసుకుంటాయని వివరించినట్లు తెలిపాయి. భారత్ కాల్పుల విరమణకు అంగీకరించినట్లు ప్రకటన రాగానే.. ఉన్నఫళంగా తీసుకున్న ఈ నిర్ణయంపై మోదీ సర్కారుపై వ్యతిరేకత వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఈ కథనాలు ప్రచురితమవ్వడం గమనార్హం..!

విదేశాంగ శాఖ వర్గాలదీ అదే మాట

భారత విదేశాంగ శాఖ(ఎంఈవో) వర్గాలను ఉటంకిస్తూ పలు జాతీయ, అంతర్జాతీయ వార్తాసంస్థలు కూడా ఆదివారం కథనాలను ప్రచురించాయి. పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు దిగితే.. పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆ వర్గాలు స్పష్టం చేసినట్లు తెలిపాయి. పహల్గాం దాడులకు ప్రతిగా ఈ నెల 7న పాకిస్థాన్, పీవోకేలోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు జరిపాక.. ఆ దేశ డీజీఎంవోకు సమాచారం ఇచ్చామని పేర్కొన్నాయి. తాము చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పామని వెల్లడించాయి. దీనిపై పాకిస్థాన్ నుంచి ఎలాంటి స్పందన రాకపోగా.. సరిహద్దుల్లోని పౌరులను టార్గెట్‌గా చేసుకుని, పాక్ కాల్పులు జరిపినట్లు గుర్తుచేశాయి. ఆ తర్వాత భారత్ స్పందన తీవ్రంగా మారడంతో.. శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు పాక్ డీజీఎంవో నుంచి ఫోన్ వచ్చిందని, ఆ సమయంలో త్రివిధ దళాల భేటీ ఉండడంతో తిరిగి 3.45 సమయంలో ఇరుదేశాల డీజీఎంవోలు మాట్లాడుకున్నట్లు పేర్కొన్నాయి. ఈ సంభాషణలోనే కాల్పుల విరమణ అంశంపై చర్చ జరిగిందని తెలిపాయి. విదేశాంగ శాఖ వర్గాలు కూడా చర్చల్లో కశ్మీర్‌ను అప్పగించడం మినహా.. మరో అంశం అండబోదని, ఈ విషయంలో మధ్యవర్తిత్వాన్ని తాము కోరుకోవడం లేదని స్పష్టం చేసినట్లు పేర్కొన్నాయి.

ఆర్మీ చీఫ్‌కు పూర్తిస్వేచ్ఛ

కాల్పుల విరమణను ఉల్లంఘిస్తూ.. శనివారం రాత్రి పాక్ కాల్పులు, మిసైల్ దాడులు జరిపిన నేపథ్యంలో.. ఆదివారం ఉదయం ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ భద్రత సలహాదారు డోభాల్, సీడీఎస్ అనిల్ చౌహాన్, త్రివిధ దళాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. అటువైపు నుంచి తూటా(గోలీ) వస్తే.. మీరు(సైన్యం) శతఘ్నుల(గోలా)ను ప్రయోగించాలని సూచించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. పాకిస్థాన్ నుంచి మరోమారు కాల్పులు జరిగితే.. తిప్పికొట్టే పూర్తి స్వేచ్ఛను ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీకి ఇచ్చినట్లు పేర్కొన్నాయి. ఆ వెంటనే వెస్టర్న్ కమాండ్ పరిధిలోని అందరు కమాండర్లకు ఆ అధికారాలను బదిలీ చేస్తున్నట్లు ప్రకటించాయని వివరించాయి.

వెనువెంటనే మారిన అమెరికా తీరు!

భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా తీరు గంటల వ్యవధిలోనే మారిపోవడం గమనార్హం..! గురువారం సాయంత్రం అమెరికా విదేశాంగ మంత్రి రూబియో ఇరుదేశాల ప్రధానులతో ఫోన్‌లో మాట్లాడారు. తొలుత మోదీకి ఫోన్ చేశారు. ఆ తర్వాత పాక్ ప్రధాని షహబాజ్ షరీఫకు ఫోన్ చేసి.. 'ఆల్ ఔట్‌కు భారత్ సిద్ధమవుతోంది. మీలో మీరు చర్చించుకుని, సమస్యలను పరిష్కరించుకోండి" అని సలహా ఇచ్చారు. ఆ వెంటనే అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 'ఎక్స్'లో ఓ ప్రకటన చేశారు. భారత్-పాక్ ఉద్రిక్తతల్లో తాము తలదూర్చబోమని స్పష్టంచేశారు. శనివారం ఉదయం అనూహ్యంగా జేడీ వాన్స్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి, సంయమనం పాటించాలని, బలగాలను వెనక్కి తీసుకోవాలని కోరారు. సాయంత్రానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో "కాల్పుల విరమణకు భారత్-పాక్ అంగీకరించాయి" అని పేర్కొన్నారు. ఆ తర్వాతే ఇరు దేశాల నుంచి కాల్పుల విరమణపై ప్రకటనలు వచ్చాయి.

## సరిహద్దుల్లో సాధారణ పరిస్థితులు

శ్రీనగర్, మే 11: భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని అధికార వర్గాలు వెల్లడించాయి. కాల్పుల విరమణను ఉల్లంఘించిన ఘటనలు శనివారం రాత్రి 11గంటల తర్వాత ఎక్కడా నమోదు కాలేదని పేర్కొన్నాయి. సరిహద్దుల్లో ఎక్కడా డ్రోన్లు, క్షిపణులు, ఎయిర్‌క్రాఫ్టల శబ్దాలు వినిపించలేదని తెలిపాయి. ప్రజలు తమ రోజువారీ కార్యక్రమాలను యథావిధిగా చేసుకోవచ్చని సరిహద్దు జిల్లాల్లోని అధికార యంత్రాంగాలు సూచించాయి. కశ్మీర్ లోయలో శనివారం రాత్రి ప్రశాంతంగా గడిచిందని అక్కడి అధికారులు తెలిపారు. "ఐదు రోజుల తర్వాత మేం ప్రశాంతంగా నిద్రపోయాం. యుద్ధం ఆగేలా చేసినవారందరికీ, ఆ దేవుడికి మేం రుణపడి ఉంటాం" అని రావల్‌పొరాకు చెందిన షాజహాన్ దర్ చెప్పాడు. భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ శనివారం సాయంత్రం 5గంటలకు అమల్లోకి వచ్చింది. అయితే, తర్వాత కొద్ది సేపటి వరకు డ్రోన్లు, రాకెట్లు కనిపించాయమని ఉరీకి చెందిన అబ్దుల్ అజీజ్ చెప్పాడు. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో సరిహద్దు గ్రామాల్లోని చాలా మంది వలసవెళ్లారని, కాల్పుల విరమణ జరిగినప్పటికీ వారు ఇప్పుడే స్వస్థలాలకు రావాలనుకోవట్లేదని, ఇంకొన్ని రోజులు వేచి చూడాలని భావిస్తున్నట్లు వివరించాడు. సరిహద్దు రాష్ట్రం పంజాబ్‌లో కూడా శనివారం రాత్రి సాధారణ పరిస్థితి నెలకొంది. అయితే, జలంధర్ జిల్లాలో టపాసులపై నిషేధం విధించారు. పాకిస్థాన్‌తో పంజాబ్ 553 కిలోమీటర్ల సరిహద్దును కలిగి ఉంది.

## కాల్పుల విరమణను ట్రంప్ ప్రకటించడమేంటి

ప్రత్యేక సమావేశాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలనే ప్రతిపక్షాల ఏకగ్రీవ అభ్యర్థనను నేను పునరుద్ఘాటిస్తున్నాను. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌తోపాటు కాల్పుల విరమణను తొలుత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంపై పార్లమెంట్‌లో చర్చించాల్సిన అవసరం ఉంది. రాబోయే సవాళ్లను ఎదుర్కొనేందుకు మన సమష్టి సంకల్పాన్ని ప్రదర్శించడానికి ఇది ఒక అవకాశం" అని రాహుల్ తన లేఖలో పేర్కొన్నారు. మరోవైపు, కశ్మీర్‌ను అంతర్జాతీయ సమస్యగా చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు కాంగ్రెస్ సీనియర్ నేత సచిన్ పైలట్ తెలిపారు. కశ్మీర్ సమస్య భారత్, పాకిస్థాన్ దేశాలకు సంబంధించినది మాత్రమేనని చెప్పే బీజేపీ ప్రభుత్వం.. మూడో దేశమైన అమెరికా మధ్యవర్తిత్వాన్ని ఎలా అంగీకరించిందని ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ షరతులు ఏంటో దేశ ప్రజలకు చెప్పాలన్నారు. మరోవైపు పాకిస్థాన్‌తో చోటుచేసుకున్న పరిణామాలను వివరించేందుకు ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ కోరారు. ఈ సమావేశానికి ప్రధాని మోదీ తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

## పుష్కర పనుల్లో నాణ్యత పాటించాలి

పూలతో అందంగా అలంకరణ చేయాలని తెలిపారు. పిండ ప్రధాన భవనం అసంపూర్తిగా ఉందని దేవాదాయ ఇంజినీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులు హారతి కార్యక్రమాన్ని వీక్షించేందుకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులు నదిలోకి స్నానాలకు వెళ్ళడానికి తాత్కాలిక రహదారి ఏర్పాటుతో పాటు క్వియర్ మాట్ ఏర్పాటు చేయాలని తెలిపారు.
భక్తులు నదిలోకి వెళ్లకుండా బారికేడ్స్, ప్రమాద హెచ్చరికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. నదిలో 50మంది గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడంతో పాటు నాటుపడవలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. పుష్కరాల సందర్భంగా మొట్టమొదటి సారిగా కాళేశ్వరంలో టెంట్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కార్యక్రమాలు సజావుగా, సక్రమంగా పకడ్బందీగా జరిగేందుకు మినిట్ టు మినిట్ కార్యక్రమం తయారు చేయాలని సూచించారు. హారతి కార్యక్రమం పర్యవేక్షణకు దేవాదాయశాఖ నుండి ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభోత్సవానికి వస్తున్నారని, అలాగే తదుపరి రోజుల్లో గవర్నర్, రాష్ట్ర మంత్రులు వచ్చే ఆవకాశం ఉన్నందున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకటరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, దేవాదాయ శాఖ ఆర్జెసి రామకృష్ణారావు, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూఎస్, వైద్య, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయి...

**ఈనెల 17న మున్సిపల్ కార్యాలయం**
**ముట్టడి నీ జయప్రదం చేయండి...**
**సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపు..**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 11 (అక్షరంన్యూస్)

పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయి అని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ స్థానిక గుమస్తాల సంఘ భవనంలో యర్రా రంజిత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసింది ఆరు గ్యారెంటీ ల పేరు
తోటి 2000 రూపాయలు ఉన్న పెన్షన్ను 4000 రూపాయలు చేస్తామని అలాగే వికలాంగుల
పెన్షన్ 4000 రూపాయల నుండి 6000 చేస్తామని వాగ్దానాలు చేశారు అంతేకాకుండా మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు 2500 రూపాయలు చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారు ఇంకా ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు రుణం ఇస్తామని హామీ ఇచ్చారు ఇంటి స్థలం లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు అలాగే రైతులకు రుణమాఫీలు ఇస్తామని చెప్పారు ఇంకా వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు చదువుకునే పిల్లలకు విద్యార్థినీలకు స్కూటీలు ఇస్తామని హామీ ఇచ్చారు కానీ ప్రభుత్వం వచ్చి 16 నెలలు గడుస్తున్న ఇంతమాటకు ఏ ఒక్క హామీని అమలు చేయలేదు ఆర్భాటంగా అమలు చేసిన హామీలు కేవలం ఉచిత బస్సు మాత్రమే అది కూడా ఉచిత బస్సు ప్రయాణం ప్రకటించిన తర్వాత మహిళలకు సరిపడా బస్సులను పెంచలేదు బస్సులు లేకపోవటం వలన మహిళలు నాన ఇబ్బందులు పడుతున్నారు. అలాగే 500 రూపాయలకే వంట గ్యాస్ ఇస్తామన్నారు అవి కూడా చాలామందికి అందడం లేదు అంతేకాకుండా ఉచిత కరెంటు చాలామందికి అది కూడా అమలు కావడం లేదు కాబట్టి ఈ సమస్యల మీద అలాగే స్థానిక సమస్యల మీద రోడ్లు డ్రైనేజీలు కరెంటు ఈ సమస్యల మీద ఈనెల 17వ తారీఖున ఖమ్మం మున్సిపల్ కార్యాలయాన్ని సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని ఈ కార్యక్రమాన్ని చేయడం జరుగుతుంది. కావున సిపిఎం ఆధ్వర్యంలో ఖమ్మం టౌన్ లో 60 డివిజన్ లలో స్థానిక



సమస్యలపై సర్వేలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుంది. 17వ తారీఖున దరఖాస్తులు తీసుకొని ప్రజలందరూ కూడా తమ సమస్యలపై మున్సిపల్ కార్యాలయానికి రావాలని ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పిలుపునిచ్చారు కావున ప్రజలందరూ కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తమ సమస్యలపై పోరాటానికి సంసిద్ధం కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు,సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజేనేపల్లి శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ నాయకులు మరియు 31 వ డివిజన్ కార్పొరేటర్ యర్రా గోపి, 35వ డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, షేక్ సైదులు,షేక్. హిమామ్, మద్ది సత్యం, వ్యాపార వర్గాల నాయకులు బండారు వీరబాబు, పోతురాజు జార్జి, సోమవారపు సుధీర్, రంగు హనుమంతచారి, షేక్ బాబు, బండారు సునీత, గబ్బేటి పుల్లయ్య, కన్నెకంటి శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

## కుంచం సైదులు వివాహానికి హాజరైన మంత్రి పొంగులేటి, పాల్గొన్న ఐ ఎన్ టి యు సి నాయకులు.



**భద్రాద్రి కొత్తగూడెం / ఖమ్మం / మే 11/అక్షరం న్యూస్ -**
పీవీకే 5 లో క్లర్క్ సైదులు వివాహం తల్లాడ మండలం మల్లారం గ్రామంలో ఆదివారం జరిగింది. ఈ వివాహానికి రాష్ట్రా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ వారి మిత్ర బృందం తో కలసి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగినది. ఈ కార్యక్రమం లో బుటిక రాజేశ్వర్ రావు, చిలక రాజయ్య డేవిడ్ రాజు, నాగేశ్వరావు, నాగార్జున, రాంబాబు, జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఖండేబాల్లూర్ లో భక్తి శ్రద్ధ తో సంధాల్ ఊరేగింపు నిర్వహణ



**మద్నూర్ / మే 12 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
జుక్కల్ మండలం ఖండేబాల్లూర్ గ్రామంలో మైబూబ్ సుభాని దర్గా సంధాల్ ఊరేగింపు భక్తులు భక్తి శ్రద్ధ తో నిర్వహించడం జరిగింది. ఖండేబాల్లూర్ గ్రామానికి చెందిన మనోహర్ బాబా తన స్వంత వ్యవసాయా భూమి లో మైబూబ్ సుభాని నూతన దర్గా నిర్మాణం చేపట్టడం జరిగింది. ఆదివారం రోజున సంధాల్ మనోహర్ బాబా ఇంటి నుండి గుర్రపు స్వారీగా గ్రామంలోని విధుల గుండా దర్గా వద్దకు ర్యాలీగా వెళ్లడం జరిగింది. సంధాల్ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దర్గా వద్దా పెద్ద వారు సంధాల్ మరియు చాధార్ పూలమాల వేసి ప్రత్యక ప్రార్థనలు చేశారు. సంధాల్ కార్యక్రమానికి వచ్చిన వారందరికీ దర్గా ఆవరణలో అన్నదాన కార్యక్రమం మనోహర్ బాబా నిర్వహించడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో చేరి దర్గా వద్దా మైబూబ్ సుభాని మీద ఉన్నటువంటి భక్తిని చాటుకోవడం జరిగింది. సంధాల్ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, ఇతర గ్రామాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# ముగ్గురు మంత్రులు సమీక్ష సమావేశాలు తప్ప..

**సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ పాలేరు రిజర్వాయర్ అనుసంధానం**
**అడుగు ముందుకు పడదం లేదు..**
**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్**
**రబీ సీజన్ ధాన్యం దిగుమతి విషయంలో ప్రభుత్వంకి**
**మిల్లర్ల మధ్య వివాదం పరిష్కారం చేసి**
**ధాన్యం కొనుగోలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి ..**
**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 11/ వైరా (అక్షరంన్యూస్)

ఖమ్మం:- ఉమ్మడి ఖమ్మం జిల్లా లో సాగర్ ఆయకట్టు తో కలిపి ఆరున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించే దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు ముగ్గురు మంత్రులు ఉన్న అడుగు ముందుకు పడడం లేదు అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు అన్నారు.ఆదివారం ఖమ్మం సుందరయ్య భవన్ లో మాది నేని రమేష్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కమిటీ సమావేశంలో సుదర్శన్ మాట్లాడుతూ మంత్రులు సమీక్ష సమావేశాలు నిర్వహించడం తప్ప బడ్జెట్ లో నిధులు కేటాయింపులు మాత్రం చాలా తక్కువగా ఉన్నాయి అన్నారు. ప్రాజెక్ట్ ప్రధాన కెనాల్ పూర్తి చేసి పాలేరు రిజర్వాయర్ అనుసంధానం పనులు నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ఖమ్మం జిల్లా లో సాగు నీరు సమస్యలు మరింత వచ్చే అవకాశం ఉందని అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయుటకు అవసరమైన నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లాగా రబీ సీజన్ ధాన్యం క్వింటాక 67 కేజీ ల బియ్యం ప్రభుత్వం కి మిల్లర్ల అందించాలనే నిభందనలు వల మిల్లర్ల రబీ సీజన్ ధాన్యం నూకలు శాతం ఎక్కువ గా వస్తాయి గిట్టుబాటు కావడం లేదు అంటే ప్రభుత్వం మొండి గా వ్యవహరించడం తో మిల్లర్ల రైతులు ధాన్యం క్వింటాళ్ల కు ఐదు



నుంచి పది కేజీలు తరుగు పేరుతో కట్టింగ్ చేస్తున్నారు అని రబీ సీజన్ ధాన్యం నుంచి ప్రభుత్వం రిటన్ బియ్యం ఖరీఫ్ సీజన్ కంటే తక్కువ తీసుకోవాలి అని డిమాండ్ చేశారు తరుగు పేరుతో రైతులు నుంచి కట్టింగ్ చేయుటకు ప్రభుత్వం అవకాశం ఇవ్వకుండా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు, అకాల వర్షాలు వస్తున్న నేపథ్యంలో ఖమ్మం జిల్లా లో ధాన్యం కొనుగోలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి అని కోరారు ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా, గోడవర్తి నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, సహా కార్యదర్శులు రచ్చా నరసింహారావు,బిక్కసాని గంగాధర్, మహిళా రైతు జిల్లా కో కన్వీనర్లు బొంతు సమత, గూడూరి ఉమా, తుళ్ళూరు రమేష్, మల్లెంపాటి రామారావు దొండపాటి నాగేశ్వరరావు, బాణాల శ్రీనివాసరావు,కుసుపూడి మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి కి తల్లాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానం..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 11/ తల్లాడ (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలం పాత పినపాక గ్రామంలో15 లక్షల రూపాయల సిసి రోడ్లు శంకుస్థాపన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చేశారు. ఈ కార్యక్రమం అనంతరం ఎంపీ ని మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు దీవెల కిష్టయ్య, దిరిశాల నరసింహారావు, తూము వీరభద్రరావు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా అనిల్, కటిక కిరణకుమార్,యూత్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, భూక్య అంజయ్య , బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ విస్తరణకు సిపిఐ శ్రేణులు కృషి చేయాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా .**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / రామవరం / మే 11/అక్షరం న్యూస్ - : పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించేవిధంగా కృషి చేయడం ద్వారా పార్టీ విస్తరణకు నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలనీ సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని రామవరం సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కార్మికవర్గానికి, పేదప్రజలకు అనునిత్యం సేవలందించేది కమ్యూనిస్టు పార్టీ, ఏఐటీయూసీనేనని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి ఎదురులేదని, ప్రజలకు అందించిన సేవల ఫలితంగాలో రోజురోజుకు జనాదరణ పెరుగుతుందని అన్నారు. కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని, ఎమ్మెల్యే కూనంనేని కృషితో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో నాయకులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీను, ఎస్ కె ఫహీమ్, పాటి మోహన్, మాతంగి లింగయ్య, మాటేటి గోపాల్, గురుమూర్తి, గోపి, తూముల శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్, ఖయూమ్, నగేష్, అంకూస్, సింగిరాల రమేష్, దాసు, జలీల్, రణధీర్, మర్రి కృష్ణ, విజయలక్ష్మి, దార లక్ష్మి, శంకర్, దాట్ల శ్రవణ్, అలీం, అనీఫ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




## స్వగ్రామానికి సేవ చేయటం సంతోషంగా ఉంది..

**లక్ష్మీ కన్ స్ట్రక్షన్స్ అధినేత వట్టి కొండ శ్రీనివాసరావు..**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 11 /తల్లాడ (అక్షరంన్యూస్)



జన్మభూమికి, స్వగ్రామానికి సేవ చేయటం సంతోషంగా ఉందని లక్ష్మీ కన్ స్ట్రక్షన్స్ అధినేత, అన్నారుగూడెం గ్రామానికి చెందిన వట్టికొండ శ్రీనివాసరావు అన్నారు. హైదరాబాదులో ప్రముఖ కాంట్రాక్టర్ గా ఉంటున్న శ్రీనివాసరావు ఆదివారం అన్నారు గూడెం గ్రామంలో జరిగే యలమంచి వెంకటయ్య కుమారుని వివాహానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన స్వగ్రామం కావడంతో స్నేహితుని కుమారుని వివాహానికి హాజరైనట్లు తెలిపారు. గ్రామంలో సాయిబాబా దేవాలయానికి, అంకమ్మ మహాలక్ష్మమ్మ దేవాలయానికి లక్ష చొప్పున రెండు లక్షలు రూపాయలు అందించినట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో కూడా తన వంతు సహాయంగా గ్రామ ప్రజలకు అందిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురిని కలిసి ఆప్యాయంగా పలకరించారు.

## మానవత్వం చాటుకున్న ఎంపీ

**ప్రత్యేక శ్రద్ధ చూపి ఆటో డ్రైవర్ కుమారుడి**
**బోన్ మ్యారో చికిత్సకు రూ.3 లక్షల పీఎంఆర్ఎఫ్ ఎల్ ఓసీ మంజూరు ..**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 11 (అక్షరంన్యూస్)**
ఖమ్మం:"సారూ.. నా బిడ్డను బతికించండయ్యా. రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబం.. ఆదుకోండయ్యా.." అని వైరా పాత తండాకు చెందిన ఆటో డ్రైవర్ బానోత్ సైదులు..చేసిన విజ్ఞప్తికి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి వెంటనే.. స్పందించి ఆ కుటుంబానికి కొండంత భరోసానిచ్చారు. ఆటో డ్రైవర్ బానోతు సైదులు కుమారుడైన ఏడేళ్ల ఉపేందర్ బోన్ మ్యారోకు సంబంధించిన జన్యుపరమైన వ్యాధితో బాధపడుతుండగా..అతడి తల్లిదండ్రులు పది రోజుల కిందట ఎంపీ రఘురాం రెడ్డిని కలిసి వివరించి.. చికిత్స చేయించేందుకు తమకు ఆర్థిక స్థోమత లేదని వివరించారు. వారి గోడు విని, అనారోగ్యంతో బాధపడుతున్న ఆ పసి బాలుడి బాధను చూసి.. ఎంపీ రఘురాం రెడ్డి చలించారు. వెంటనే ప్రధానమంత్రి రిలీఫ్ ఫండ్(పీఎంఆర్ ఎఫ్)కు దరఖాస్తు చేయించి, ప్రత్యేక శ్రద్ధతో ఢిల్లీలోని కార్యాలయ సంబంధిత అధికారులను సంప్రదించి.. బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ శస్త్ర చికిత్స కోసం రూ. 3లక్షల ఎల్ఓ సీ పత్రం మంజూరు చేయించారు. ఈ మేరకు ఎంపీ రామ సహాయం ఆదివారం తన నివాసంలో సదరు ఆటో డ్రైవర్ కుటుంబానికి అందజేశారు. ఆ బాలుడి ఆపరేషన్.. విజయవంతం కావాలని, వారి ఇంట మళ్లీ ఆనందాలు విరబూయాలని ఈ సందర్భంగా ఎంపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## స్వార్థం లేని ప్రేమకు తల్లి ప్రేమ ప్రతీక


**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా .**
భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / రామవరం / మే 11/అక్షరం న్యూస్ - : స్వార్థం లేని ప్రేమకు తల్లి ప్రేమ ప్రతీక అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని రామవరం సెంటర్లో మదర్స్ డే సందర్భంగా జంజర్ల కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవంలో అయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరి జీవితంలో తల్లి మొదటి స్నేహితురాలిని, మొదటి గురువని పేర్కొన్నారు. మాతృశక్తి లేనిదే సమాజం లేదని,. మహిళా శక్తి లేకుండా దేశ అభివృద్ధి జరగదని, తల్లుల అభివృద్దే కుటుంబాల అభివృద్ధి, అదే దేశ అభి వృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. కనిపెంచిన తల్లిదండ్రులు మరువవద్దని, వారిని కడదాకా కంటికిరెప్పలా కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాపు సీతాలక్ష్మి, నాయకులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీను, ఎస్ కె ఫహీమ్, పాటి మోహన్, మాతంగి లింగయ్య, మాటేటి గోపాల్, గురుమూర్తి, గోపి, తూముల శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్, ఖయూమ్, నగేష్, అంకూస్, సింగిరాల రమేష్, దాసు, జలీల్, రణధీర్, మర్రి కృష్ణ, విజయలక్ష్మి, దార లక్ష్మి, శంకర్, దాట్ల శ్రవణ్, అలీం, అనీఫ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్యాస్ సిలిండర్ ప్రమాద ఘటన బాధితులకు అండగా ఉంటాం..

**ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**
**మిట్టపల్లి లో గుదికొండ కుటుంబానికి పరామర్శ, ఆర్థిక సాయం అందజేత ..**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 11 /తల్లాడ (అక్షరంన్యూస్)
మండలంలోని మిట్టపల్లి గ్రామంలో ఇటీవల గ్యాస్ సిలిండర్ పేలిన దుర్ఘటనలో నలుగురు దుర్మరణం చెందగా..తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతున్న గుదికొండ వినోద్ ను ఖమ్మ పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఆదివారం పరామర్శించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి తో కలిసి బాధితుడి ఇంటికి వెళ్లి మాట్లాడారు. ఈ ఘటన జరగడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అండగా ఉంటామని అభయామిస్తూ.. ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్మీ కమాండర్లకు ఫుల్ పవర్



న్యూఢిల్లీ: భారత్‌తో కాల్పుల విరమణకు అంగీకరించిన కొద్ది గంటల్లోనూ పాక్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని తుంగలోకి తొక్కడాన్ని ఇండియన్ ఆర్మీ సీరియస్‌గా తీసుకుంది. ఇరు దేశాల డీజీఎంఓల మధ్య కుదిరిన ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘిస్తే కౌంటర్ చర్యలు తప్పవని హెచ్చరిక సందేశాలిచ్చింది. పాక్ ఉల్లంఘనలకు పాల్పడితే కౌంటర్ ఆటాక్ ఇచ్చేందుకు వెస్టర్న్ బోర్డర్స్‌లోని ఆర్మీ కమాండర్లకు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పూర్తి అధికారులు ఇచ్చారు. పాక్ కాల్పుల విరమణను ఉల్లంఘించడంపై ఆర్మీ కమాండర్లతో ద్వివేది సమావేశమై ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణను శనివారం ప్రకటించారు. ఆ వెంటనే భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ సాయంత్రం 5 గంటలను నుంచి కాల్పులు విరమణను ఇరు దేశాలు పాటిస్తున్నాయంటూ కీలక ప్రకటన చేశారు. అయితే ఈ ప్రకటన చేసిన కొన్ని గంటలకే పాకిస్థాన్ తన తెంపరితనాన్ని మరోసారి చాటింది. భారత్ సరిహద్దుల వెంబడి డ్రోన్‌లతో దాడికి దిగింది. పలు చోట్ల కాల్పులకు తెగబడింది. వీటిని భారత్ సైన్యం సమర్థంతంగా తిప్పికొట్టింది.ఏప్రిల్ 22న పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పహల్గాంలో విరుచుకుపడి 26 మంది టూరిస్టులను అత్యంత పాశవికంగా కాల్చిచంపడంపై భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తాయి. ఇందుకు ప్రతిచర్యగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోకి భారత బలగాలు చొచ్చుకెళ్లి 26 ఉగ్రస్థావరాలను నేలమట్టం చేశాయి. 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టాయి. రాడార్ ఇన్‌స్టలేషన్స్, కమాండ్, కంట్రోల్ సెంటర్లు, ఆయుధ గిడ్డంగులపై శతఘ్నుల వర్షం కురిసింది.

## అప్పుడే ఇళ్లకు రాకండి.. సరిహద్దు గ్రామ ప్రజలకు కీలక సూచన

భారత్-పాకిస్తాన్ దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతున్నాయి. ఇరు దేశాల మధ్య శనివారం కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. దీంతో సరిహద్దు గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. పహల్గాం ఉగ్రదాడకి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్.. పాకిస్తాన్ పై దాడులకు దిగిన సంగతి తెలిసిందే. దీంతో పాకిస్తాన్ కూడా డ్రోన్లతో సరిహద్దు గ్రామాల పై దాడికి దిగింది

ఈ దాడుల నేపథ్యంలో జమ్ము, కశ్మీర్‌లోని బారాముల్లా, బందిపొరా, కుప్వారా జిల్లాల్లోని సరిహద్దు రేఖకు సమీపంలో ఉన్న గ్రామాలకు చెందిన దాదాపు 1.25 లక్షల మందిని భద్రతా బలగాలు సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. ఇప్పుడు ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ఆయా గ్రామాల ప్రజలు తిరిగి తమ ఇళ్లకు వెళ్లేందుకు రెడీ అవుతున్నారు. అయితే ఇప్పుడే ఇళ్లకు తిరిగి రావొద్దని ఆ ప్రజలకు జమ్ము, కశ్మీర్ పోలీసులు సూచనలు చేశారు. వెంటనే వస్తే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు.



పాక్ డ్రోన్ దాడుల కారణంగా సరిహద్దు గ్రామాల్లో చాలా ఫిరంగి గుళ్లు చెల్లాచెదురుగా పడిపోయాయి. వాటి వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగే ప్రమాదం పొంచి ఉంది. కాబట్టి బాంబు నిర్వీర్య బృందాలను ఆయా గ్రామాలకు పంపి ఆ ఫిరంగులను నిర్వీర్యం చేస్తామని, అందువల్ల ఇప్పుడే ప్రజలు తమ ఇళ్లకు తిరిగి వెళ్లొద్దని పోలీసులు సూచించారు.

# ప్రధాని మోదీకి రాహుల్ కీలక సూచన



న్యూఢిల్లీ, మే 11: భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకున్న వేళ.. ఈ ఇరు దేశాలు తాజాగా కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్న నేపథ్యంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశాల్లో ఆపరేషన్ సింధూర్‌తోపాటు కాల్పుల విరమణ ఒప్పందంపై చర్చ జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఆదివారం ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ లేఖ రాశారు.పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రతిపక్షాలు ఏకగ్రీవంగా తీర్మానించాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్‌తోపాటు కాల్పుల విరమణ ఒప్పందంపై పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చించడం ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి మనమంతా ఇలా సమావేశమై నిర్ణయం తీసుకోనే అవకాశం లభిస్తోందని ఆయన చెప్పారు. తన ఈ డిమాండ్‌పై వెంటనే స్పందించి.. నిర్ణయం తీసుకుంటారని రాహుల్ గాంధీ విశ్వాసం వ్యక్తం చేశారు.

మరోవైపు పార్లమెంట్ ఉభయ సభలను సమావేశ పరిచి.. పహల్గాంలో ఉగ్రదాడిపై చర్చించాలని ప్రధాని మోదీకి ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే లేఖ రాశారు. ఏప్రిల్ 28వ తేదీన ప్రధాని మోదీకి ఖర్గే ఈ లేఖ రాసిన విషయం విదితమే. అయితే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ రాసిన లేఖపై మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. ఈ అంశంపై గతంలోనే ప్రధానికి లేఖ రాశానని చెప్పారు. ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ రాసిన లేఖకు తాను మద్దతు తెలుపుతున్నానని ఈ సందర్భంగా ఖర్గే స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ రాసిన లేఖ పట్ల ప్రధాని మోదీ సానుకూలంగా స్పందిస్తారని ఖర్గే విశ్వాసం వ్యక్తం చేశారు.

పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో భారత్ ఆపరేషన్ సిందూర్ పేరిట సైనిక చర్యల చేపట్టిన తర్వాత కేంద్రం రెండు సార్లు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశాలకు ప్రధాని మోదీ హాజరు కాలేదు. అయితే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ప్రతీకారం తీర్చుకోవడానికి ప్రభుత్వం చేపట్టే ఎటువంటి చర్యకైనా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఈ అఖిల పక్ష సమావేశాల్లో ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసిన విషయం విషయం విధితమే.

ఏప్రిల్ 22వ తేదీన జమ్మూ కశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు క్షాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది మరణించారు. ఈ ఘటన వెనుకు కర్మ, కర్త, క్రియ అంతా పాకిస్థాన్ ఉందనే బలమైన సాక్ష్యాలను భారత్ సంపాదించింది. దీంతో పాక్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దాంతో సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. అలాగే భారత్‌లోని పాకిస్థానీలంతా దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. అందుకు గడువు సైతం విధించింది. ఆ తేదీ కూడా ముగిసింది.

ఇక పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాదులపై ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ చర్యలు తీసుకుంది. అందుకు ప్రతిగా భారత్ సరిహద్దులోని పలు రాష్ట్రాల్లోకి పాక్ సైన్యం డ్రోనులు, క్షిపణులతో దాడికి దిగింది. వెంటనే స్పందించిన భారత్.. వీటిని తిప్పికొట్టింది. ఇక కాల్పుల విరమణ ఒప్పందాన్ని సైతం పాకిస్థాన్ ఉల్లఘించింది. దీనికి సైతం భారత్ తనదైన శైలిలో సమాధానమిచ్చింది.

ఇలాంటి పరిస్థితులు ఇరు దేశాల మధ్య నెలకొన్న నేపథ్యంలో పార్లమెంట్ ఉభయ సభలను సమావేశం ఏర్పాటు చేసి.. దీని వేదికగా పరిస్థితులపై చర్చించాలని విపక్ష కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం భావిస్తోంది. అందులోభాగంగా ప్రధాని మోదీకి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ లేఖ రాశారు.

## భారత సైన్యం రావల్పిండిలోనూ గర్జించింది: రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులకు గట్టి జవాబిచ్చామని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. భారత సాయుధ బలగాల సత్తా సరిహద్దులకే పరిమితం కాలేదని, పాక్ సైని ప్రధాన కేంద్రమున్న రావల్పిండిలోని గర్జించిందని చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో బ్రహ్మోస్ ఉత్పత్తి యూనిట్‌ను వర్చువల్ తరహాలో రాజ్‌నాథ్ సింగ్ ఆదివారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇండియన్ ఆర్మీ ఎంతో ధైర్యసాహసాలను ప్రదర్శించడంతో పాటు నిగ్రహం పాటించిందని, పాకిస్థాన్‌లో పలు మిలటరీ పొజిషన్లపై భీకరదాడి చేసి గట్టి సమాధానం ఇచ్చిందని చెప్పారు.

ఆపరేషన్ సింధూర్ కేవలం మిలట్రీ చర్య మాత్రమే కాదని, భారతదేశ రాజకీయ, సామాజిక, వ్యూహాత్మక సంకల్ప శక్తికి చిహ్నమని రాజ్‌నాథ్ అన్నారు. ఉగ్రవాదంపై పోరులో భారత్ సత్తా ఏమిటో చూపించామని, ఉగ్రవాదులు, వారి మాస్టర్లు సరహద్దులు వెంబడి ఉన్నా వెంటాడి వేటాడతామని నిరూపించామని చెప్పారు. పహల్గాం బాధితులకు న్యాయం చేకూరిందని చెప్పారు. భారత్ ఎక్కడా ప్రజలను టార్గెట్ చేయలేదని, పాక్ మాత్రం భారత ప్రజలు, గురుద్వారాలు, ఆలయాలను లక్ష్యంగా చేసుకుని దాడి చేసిందని విమర్శించారు. పాక్ దాడులను మన సైన్యం దీటుగా తిప్పికొట్టిందని చెప్పారు.

నయాభారత్

'ఇది నయాభారత్...ఉగ్రవాదాన్ని ఎంతమాత్రం సహించబోమని ఆపరేషన్ సిందూర్‌తో చాటిచెప్పాం" అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ప్రత్యేక కారణాల వల్ల ఈరోజు తాను లక్నో రాలేకపోయానని, పోఖ్రాన్ అణు పరీక్షలు చేసిన రోజునే లక్నో యూనిట్ ప్రారంభం కావడం గొప్పగా ఉందని చెప్పారు.

## డ్రగ్స్ కొనుగోలు.. హైదరాబాద్‌లో మహిళా డాక్టర్ అరెస్టు



హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళా డాక్టర్ డ్రగ్స్ కొనుగోలు చేస్తూ రెడ్ హ్యాండెడ్‌గా పోలీసులకు చిక్కారు. రూ.5 లక్షల విలువైన మాదకద్రవ్యాలను ఓ కొరియర్ నుంచి తీసుకుంటుండగా డా.నమ్రతా చిగురుపాటిని పోలీసులు అరెస్టు చేశారు. గతంలో ఆమె ఒమెగా హాస్పిటల్స్ సీఈఓగా పనిచేశారు. ఆరు నెలల క్రితం రాజీనామా చేశారు. ముంబైకి చెందిన సప్లయ్యర్ వన్ష్ ధక్కర్ నుంచి కొరియర్ ద్వారా కొకెయిన్ కొనుగోలు చేస్తున్న సందర్భంలో దొరికిపోయారు. డా. నమ్రతతో పాటు ఆమెకు డ్రగ్స్ ఇచ్చిన ధక్కర్ సహాయకుడు బాలకృష్ణను కూడా పోలీసుల అదుపులోకి తీసుకున్నారు.

వాట్సాప్ ద్వారా డా. నమ్రత ధక్కర్‌ను సంప్రదించి రూ.5 లక్షల డ్రగ్స్‌కు ఆర్డర్ పెట్టారని పోలీసులు తెలిపారు. ఈ డబ్బును ఆన్‌లైన్‌లో ట్రాన్స్‌ఫర్ చేసినట్టు చెప్పారు. "వన్ష్ ధక్కర్‌తో నమ్రతకు ముందే పరిచయం ఉంది. ఆ తరువాత బాలకృష్ణ అనే వ్యక్తి ఆమెకు రాయదుర్గం వద్ద డ్రగ్స్ ఇచ్చేందుకు వచ్చాడు. ఇద్దరినీ ట్రాక్ చేసి పోలీసులు పట్టుకున్నారు. రూ.10 వేల నగదు, 53 గ్రాముల కొకెయిన్, రెండు సెల్ ఫోన్లు వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నాము" అని సీనియర్ పోలీసు ఆఫీసర్ తెలిపారు.నిందితులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన వారిని జుడీషియల్ కస్టడీకి పంపినట్టు తెలిపారు. విచారణ సందర్భంగా తాను ఇప్పటివరకూ రూ.70 లక్షలను డ్రగ్స్‌పై ఖర్చు పెట్టినట్టు నమ్రత పోలీసులకు చెప్పినట్టు తెలిసింది. దీంతో, ఈ ఉదంతం ప్రస్తుతం నగరంలో సంచలనంగా మారింది.

## పాక్‌కు చైనా మద్దతు అపోహే

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి నారాయణ




హైదరాబాద్: కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న పాకిస్థాన్‌కు చైనా మద్దతు ఇస్తోందనేది అపోహ మాత్రమేనని, ఇందుకు సంబంధించి చైనా అధికారికంగా స్పష్టం చేసిందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ తెలిపారు. ఉగ్రవాదులు ఏ మూలన ఉన్నా మట్టు పెట్టాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూంభవన్‌లో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ సుందరి పోటీలను నిర్వహించడం సిగ్గుచేటని అన్నారు. మహిళలను అడ్డంపెట్టుకుని వ్యాపారం చేస్తారా? ఈ విధానం హీనాతి హీనమైందని పేర్కొన్నారు. కాగా, అందాల పోటీలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల అనుబంధ విద్యార్థి, యువజన, మహిళా సంఘాల ప్రతినిధులు గచ్చిబౌలి స్టేడియం బయట శనివారం పెద్ద ఎత్తున నిరసనలు తెలిపారు

## ముంబై స్మగ్లర్‌కు హైదరాబాద్‌లో నెట్‌వర్క్!



హైదరాబాద్: ముంబై స్మగ్లర్ నుంచి డ్రగ్స్ కొంటూ పట్టుబడిన వైద్యురాలి కేసులో రాయదుర్గం పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. తన అనుచరుడు బాలకృష్ణ ద్వారా హైదరాబాద్‌కు డ్రగ్స్ పంపిన ప్రధాన స్మగ్లర్ వంశ్ టక్కర్‌పై పోలీసులు దృష్టిసారించారు. ఇప్పటికే వైద్యురాలు నమ్రత, బాలకృష్ణ ఫోన్లను సీజ్ చేసిన పోలీసులు డేటాను విశ్లేషించిన క్రమంలో విస్తుపోయే విషయాలు వెల్లడైనట్టు తెలిసింది.వంశ్ టక్కర్ హైదరాబాద్‌లో పెద్దఎత్తున నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నాడని.. బడా బాబులు, సంపన్నవర్గాల వారి పిల్లలు, హైప్రొఫైల్ ఐటీ ఉద్యోగులతో ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు నడుపుతున్నట్లు సమాచారం. వారు ఆ గ్రూపుల ద్వారా డ్రగ్స్ ఆర్డర్ చేస్తుంటే.. డెలివరీ బాయ్‌లతో పంపుతున్నట్లు తెలిసింది. వాట్సాప్ గ్రూపుల్లోని వారితో పోలీసులు జాబితాను సిద్ధం చేసి వారందరికీ నోటీసులిచ్చి విచారించే అవకాశమున్నట్లు సమాచారం. వంశ్ టక్కర్ అరెస్టుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపినట్లు తెలుస్తోంది

## ఎండలకు 'రాజన్న' కోడెలు విలవిల

### రెండు కోడెల మృతి, మరికొన్నింటికి అస్వస్థత

వేములవాడ: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి క్షేత్రంలో ఎండల తీవ్రతను తట్టుకోలేక గోవులు అస్వస్థతకు గురై మృత్యువాత పడుతున్నాయి. శుక్రవారం ఒక్కరోజే రెండు కోడెలు మృతి చెందగా, మరికొన్ని కోడెలు అస్వస్థతకు గురయ్యాయి. ప్రభుత్వం కోడెల సంరక్షణ కోసం నూతనంగా 4 షెడ్లను నిర్మించి వాటిలో ఫ్యాన్‌లు, స్ప్రింక్లర్లను అమర్చింది.

కానీ వాటి నిర్వహణలో, గోవులకు సరైన పరిమాణంలో పచ్చిగడ్డిని, దాణాను అందించడంలోనూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాజన్న గోశాలలో ఉన్న సుమారు 1300 కోడెలకు రెండు ట్రాక్టర్‌ల పచ్చిగడ్డి అందజేస్తున్నట్లు సిబ్బంది చెబుతున్నారు. వందల సంఖ్యలో ఉన్న కోడెలకు అది ఏమాత్రం సరిపోదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు చర్యలు తీసుకుని కోడెలను సంరక్షించాలని భక్తులు కోరుతున్నారు.



# ఇందిరమ్మ కాలనీలో ఘనంగా ప్రపంచ మాతృ దినోత్సవ వేడుకలు...

## అమ్మలకు చీరల పంపిణీ,కేక్ కటింగ్ మిఠాయిల పంపిణీ




**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ప్రపంచ మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు లాహొటి విమల్ కుమార్, కోదటి శ్రీనివాస్, కుమార్ –పావని, కిషోర్ ల సౌజన్యంతో ఇందిరమ్మ కాలనీలోని ట్రస్టులో ఆదివారం ఘనంగా ప్రపంచ మాతృ దినోత్సవ వేడుకలు జరిగాయి. ముందుగా పహాల్గంలో జరిగిన విషాద సంఘటనలను గుర్తుచేసుకొని , యుద్ధంలో వీరమరణం పొందిన ఆర్మీ సైనికులకు నిమిషం పాటు మౌనం కొవ్వత్తులు వెలిగించి నివాళు లు అర్పించారు. కార్యక్రమంలో భాగంగా సరస్వతీ మాతకు పూలమాలను వేసి ప్రారంభించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యఅతిథి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వడ్డేపల్లి శంకర్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.అందరికి ప్రపంచ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు. కనిపించి తల్లే దైవమని ఆయన అమ్మ ప్రేమను వర్ణించి, తల్లి త్యాగం, సేవలను, కష్టాన్ని వివరించినరు. ఈ స్థితిలో ఉన్న కన్నతల్లిని బాగా చూసుకోవాలని కోరినారు. అలాగే ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోని దేశానికి, ప్రాంతానికి సేవలందించాలన్నారు. ఎన్నో యేండ్ల నుండి వారికి ఉన్న, లేకున్నా సమాజారాహిత సేవ కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్న ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ దాసరి. స్వప్న మహేష్ ను ప్రశంశించినరు. తరువాత ఆయన చేతుల మీదుగా అమ్మలకు చీరల పంపిణి చేసి, కేకు కటింగ్ చేసి మిఠాయిలు పంపిణి చేసారు. ట్రస్ట్ నిర్వాహకులు దాసరి స్వప్న మహేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాలకు సహాయం అందించిన లాహొటి. విమల్ కుమార్, కోదటి. శ్రీనివాస్, కుమార్ –పావని, కిషోర్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అవతరణ పత్రిక ఎడిటర్ రామకృష్ణ కిషోర్ యాదవ్, అమ్మలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# డాగ్స్ మరియు బాంబుస్కాడతో తనిఖీలు ముమ్మరం





**ఓదెల/ పెద్దపల్లి మే 11 (అక్షరం న్యూస్ )**

భారత సరిహద్దులలో ఉద్రి క్తల పరిస్థితుల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమి షనర్ అంబార్ కిషోర్ జా ఆదేశాలతో పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఓదెల కొలనూరు పొత్కపల్లి రైల్వే స్టేషన్లలో బాంబ్ డిస్పోజల్ టీం మరియు డాగ్ స్క్వాడ్ బృందాలతో లగేజ్ మరి యు పార్సీలను బ్యాగులను తనిఖీలు చేశారు ఈ సంద ర్భంగా ఎస్ఐ దీకొండ రమేష్ మాట్లా డుతూ ప్రజల రక్షణ మరియు భద్రత చర్యలలో భాగంగా డాగ్ మరియు బాంబు స్క్వాడ్లతో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు అనుమానాస్పద వ్యక్తులను గమనిస్తే వస్తువులు కనిపిస్తే సందేశ్వదంగా ఉన్న వాహనాల సమాచారాన్ని పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు

# ఎన్టిపిసి గ్రీన్ ఎనర్జీ సీఈఓగా సరిత్ మహేశ్వరి నియామకం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస**

: ఎన్టిపిసి లిమిటెడ్ యొక్క పూర్తి యాజమాన్య అనుబంధ సంస్థ అయిన ఎన్ టి పి స . గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ కొత్త సీఈఓ గా సరిత మహేశ్వరి ని నియమించారు. ఇప్పటివరకు సిఈఓ గ ఉన్న రాజీవ్ గుప్త మళ్లీ ఎన్ టి పి సి లో ఉన్నతాధికారి గా బదిలీ అయ్యారు.మే 10, 2025 నుండి అమలులోకి వచ్చేలా కంపెనీ యొక్క కొత్త చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు కీలక నిర్వాహక సిబ్బందిగా సరిత్ మహేశ్వరిని నియమించడంతో ఉన్నత స్థాయి నిర్వహణ మార్పును ప్రకటించింది. విద్యుత్ రంగంలో అనుభవజ్ఞురాలైన మహేశ్వరికి 35 సంవత్సరాలకు పైగా గొప్ప పరిశ్రమ అనుభవం ఉంది. ఆయన అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయం నుండి మెకానికల్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీ, ఐఐటి ఢిల్లీ నుండి విద్యుత్ జనరేషన్ టెక్నాలజీలో మాస్టర్స్ డిగ్రీ మరియు ఇగ్నో నుండి ఎంబీఏ పట్టా పొందారు. తన కొత్త పాత్రకు ముందు, ఆయన ఎన్టీపీసీ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ , రాజస్థాన్ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ లకు సీఈఓ గా పనిచేశారు – ఇది మరియు రాజస్థాన్ రాజ్య విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ ల మధ్య 74:26 జాయింట్ వెంచర్. ఆయన కోర్బాలో ప్రాజెక్ట్ హెడ్ తో సహా నాయకత్వ పాత్రలను కూడా నిర్వహించారు.

# ఎన్ టి పి సి. జ్యోతి నగర్ ప్రాంతంలో ట్రాక్టర్లపై పనిచేసే డ్రైవర్‌కు పెరిగిన వేతనాలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్ టి పి సి ఏరియాలో ఉన్న సుమారు 100 ట్రాక్టర్ డ్రైవర్లకు 2000 రూపాయలు నెలకు వేతనం పెరిగిందని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్ ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ తెలిపారు. ఆదివారం ఎన్ టి పి సి ఆటోనగర్ లోని రామగుండం ఏరియా మోటార్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మూడు దఫాలుగా ట్రాక్టర్ ఓనర్స్ తో జరిగిన చర్చల్లో ఎట్టకేలకు ఒప్పందం కుదిరిందని వివరించారు. .ఎన్టిపిసి జ్యోతి నగర్ ప్రాంతంలో ట్రాక్టర్ల పై గత 25 సంవత్సరాలుగా డ్రైవర్లుగా పనిచేస్తున్నారు. వీరికి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతన ఒప్పందాలు చేసుకోవడం జరుగుతుంది.గత వేతన ఒప్పందం కాల పరిమితి ముగిసిన వెంటనే మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ యాజమాన్యాలకు తేది:25-03- 2025. న వేతన ఒప్పందం చేసుకోవడం కోసం యాజమాన్యాలకు ఒక లేఖ రాయడం జరిగిందనీ.ఆ తర్వాత తేది: 07- 04-2025 న డిమాండ్ నోటీస్ పంపించడం జరిగిందనీ.ఆ తర్వాత తేది:16- 04- 2025 న సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగిందనీ. అనంతరం ట్రాక్టర్ యాజమాన్యాలు వెంటనే స్పందించి మూడు దఫాలు గా యూనియన్ ప్రతినిధుల తో సానుకూల వాతావరణంలో చర్చలు జరిపి చివరికి గత వేతన ఒప్పందంపై 2000/- రూపాయలు అదనంగా పెంచుకోవడం జరిగింది. పెరిగిన వేతనాలతో ప్రతి డ్రైవర్ కు నెల కు 26 రోజులకు వేతనం 17,100/- ఇవ్వాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫాం, ఒక జత “షు” ఒక హెల్మెట్, ఒక టవాల్,మరియు నెలకు 4 సంతూరు, 4.బట్టల సబ్బులు,ఒక తువ్వాల, సంవత్సరానికి ఒక నెల జీతం బోనస్, 18 లీవులు, 15 రోజుల సర్వే ఇవ్వాలని, టెంపర్ వారి జీతం పర్మనెంట్ జీతం కన్నా 50/- తక్కువ ఇవ్వాలి, సంవత్సరానికి పండగ సెలవులు పది రోజులు ఇవ్వాలని ఏదైనా రాత్రివేళలో పనిచేసినచో ఒకటిన్నర మాస్టర్ కట్టివ్వాలి. ఎలాంటి కారణం లేకుండా డ్రైవరును తొలగించరాదు. తొలగించిన తొలగించినచో ఒక నెల జీతం ఇవ్వాలి అలాగే డ్రైవర్ కూడా డ్యూటీ మానివేసినచో 15 రోజులు ముందు యాజమానికి తెలియజేయాలి, ఎన్టిపిసి ప్లాంట్ నందు నడిపే డ్రైవర్లకు మెడికల్ టెస్ట్ కు వెళ్లవలెను మెడికల్ టెస్ట్ పాసుకాని వారికి గేట్ పాస్ జీతం ఇవ్వడం కుదరదు డ్రైవరు ప్లేస్ లో కొత్త డ్రైవర్ను ఇవ్వవలెను సంఘంలో సభ్యత్వం ఉన్న ట్రాక్టర్ యాజమానికి డ్రైవర్ను ఇవ్వాలి యూనిఫ్ యజమాని కూడా సంఘంలో సభ్యత్వం ఉన్న డ్రైవర్ను నియమించుకోవాలి ప్రతి డ్రైవర్ లైసెన్స్ కలిగి ఉండాలి డ్రైవర్ సంఘం డ్రైవర్ను ఇవ్వని పక్షంలో యజమాని వేరే డ్రైవర్ను పెట్టుకుంటే మాకు ఎలాంటి అభ్యంతరం లేదుప్రతినెల 10వ తారీకు లోపు డ్రైవర్లకు జీతాలు ఇవ్వాలి డ్యూటీలో ఏదైనా ప్రమాదం జరిగినచో పూర్తి బాధ్యత యాజమానిదే ఓనర్ వద్ద అడ్వాన్స్ తీసుకో రాదు మరియు ఓనర్ కూడా ఇవ్వరాదు. ఒకవేళ తీసుకున్న ఇచ్చిన డ్రైవర్ సంఘం మరియు ఓనర్ సంఘానికి బాధ్యత లేదు నెల ఆరు నెలల పని చేసిన డ్రైవర్ కు అన్ని హక్కులు వర్తిస్తాయి ఏ ఒక్క డ్రైవర్ కూడా మద్యం సేవించి ట్రాక్టర్ నడపరాదు అలాగే ట్రాక్టర్ హై స్పీడ్ నడపరాదు లోడు ట్రాక్టర్కు కచ్చితంగా కవర్ కప్పుకొని వెళ్ళాలి మరియు డ్రైవర్ ప్రతి సోమవారం రోజున ఆబ్సెంట్ చేయరాదు ఒకవేళ ఏదైనా ఎమర్జెన్సీ పని ఉన్నచో ముందుగానే ఓనర్ కు తెలియపరచాలి ఈ ఒప్పందం ట్రాక్టర్ యజమానులు మరియు రామగుండం ఏరియా మోటార్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు అనుబంధ ట్రాక్టర్ డ్రైవర్ యూనియన్ మధ్య పరస్పర అవగాహన పై ఒప్పందం జరిగింది.ఈ ఒప్పందం 2025- మే- 01 నుండి 2027- ఏప్రిల్- 30 వరకు అమలులో ఉంటుంది. డ్రైవర్ల కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఈ ఒప్పందం చేసుకోవడం జరిగింది.ఈ ఒప్పందంలో యజమానుల సంఘం. నాయకులు శ్రీనివాసు, ఆంజనేయులు, శివకుమార్, రాజేశం, రాజేందర్. మరియు డ్రైవర్స్ యూనియన్ ప్రతినిధులు ఈ నరేష్ ,చిలుక శంకర్ ,బి కొమరయ్య, ఎడ్ల రవికుమార్, ఏ మురళి, ఎస్ తిరుపతి, బి శ్రీనివాస్, జే స్వామి, సురేష్, బి రమేష్, కోమలరాం ,సంజీవ్. తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలు అధైర్యపడవద్దు అండగా ఉంటా

### తడిసిన ధాన్యంలో ఉప్పు నీళ్ళు చల్లాలి
### రంగు మారినా తడిసిన ధాన్యాన్ని కొంటాం
### కేంద్రాల్లో అందుబాటులో టార్పాలిన్ కవర్లు
### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

**పెద్దపల్లి టౌన్ మే 11 అక్షరం న్యూస్**



పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఆదివారం రోజున స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి రైతులకు భరోసా ఇచ్చారు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ శనివారం రోజున కురిసిన వర్షం వల్ల ధాన్యం అనుకోకుండా తడిస్తే రైతులు చిన్న చిట్కా పాటించాలని సూచించారు తడిసిన దాన్యంపై ఉప్పు నీళ్ల చల్లితే ధాన్యం రంగు మారకుండా గింజ నలుపు రంగులోకి మారకుండా ఉంటుందని రైతులు ఈ చిట్కా పాటించాలని కోరారు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ గౌరెడ్డిపేట కేంద్రాల్లో వర్షం నీరు కింది నుండి ధాన్యం రాసుల్లోకి చేరి కొంతమేర ధాన్యం తడిసిందని అన్నారు తడిసిన ధాన్యం రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు కొనుగోలు చేయిస్తానని తూకం వేసిన తరువాత ఆ బస్తాలను వేరుగా ఉంచితే రైస్ మిల్లర్లకు పంపించేందుకు తను చర్యలు తీసుకుంటానని నిర్వాహకులు ఆదిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు వ్యవసాయ మార్కెట్లో సుమారుగా 16 వేల క్వింటాళ్ల వరకూ వరి ధాన్యం వచ్చిందని, ఇందులో 11వేల క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసి మిల్లులకు తరలించినట్లు పేర్కొన్నారు మిగిలిన ధాన్యాన్ని ఇంకా వచ్చే ధాన్యాన్ని కూడా వేగవంతంగా కొనుగోలు పూర్తి చేసేలా అధికారులకు అదేశాలిస్తామని రైతులకు హామీ ఇచ్చారు ఎలాంటి కటింగ్ లేకుండా మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతులకు తాను ఎమ్మెల్యేగా ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి సంక్షేమం కోసం పని చేస్తానన్నారు కొనుగోలు చేసిన ధాన్యానికి నిర్ణీత గడువులోగా చెల్లింపులు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతుల కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు నియోజకవర్గంలోని అన్ని కోనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు మరింత వేగవంతం చేస్తామని పేర్కొన్నారు ఈకార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి డైరెక్టర్లు మాజీ చైర్మన్ జడల సురేందర్ మార్కెట్ అధికారులు కాంగ్రెస్ నాయకులు భూషణవేన సురేష్ గౌడ్ నూగిల్ల మల్లయ్య భూతగడ్డ సంపత్ అమ్రేశ్ పాగాల శ్రీకాంత్ మసూద్ నదీం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు - ఎస్సై దీకొండ రమేష్



**ఓదెల/పెద్దపల్లి మే 11 (అక్షరం న్యూస్)**



మానేరు పరివాహక ప్రాంతాలలో ఇసుకను అనుమతి లేకుండా తీసుకెళ్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబ డతాయి అని. అదేవిధం గాగుంపుల గ్రామంనుండి మానేటి వాగు ఇసుకను అనుమతి లేకుండా తీసుకొని వెళ్తున్న డాక్టర్ను . పట్టుకొని సీల్ చేసి కేసు నమోదు చేసిన ఎస్ఐ దికొండా రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూమానేరు నదిలో ఎలాంటి. అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే ఎంతటి వారైనా చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకో బడుతాయి అని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపినారు.

# హై కోర్ట్ చీఫ్ జస్టిస్‌ను కలిసిన బార్ అసోసియేషన్ ప్రతినిధులు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీపీసీ జ్యోతిభవన్ లో బస చేసిన తెలంగాణ హై కోర్ట్ చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ ను ఆదివారం గోదావరిఖని బార్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాద పూర్వకం కలిశారు.ఈ సందర్భం గా ఆయన ను శాలువ తో సత్కరించి పూల బోకె ను అందచేసారు.ఈ సందర్భం గా శారదానగర్ లో నిర్మిస్తున్న నూతన కోర్ట్ భవనాలకు. నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి అయ్యేలా చొరవ చూపాలని విన్నవించారు.దీనికి సుజయ్ పాల్ సానుకూలం గా స్పందించి త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.చీఫ్ జస్టిస్ ను కలిసిన వారిలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్,జాయింట్ సెక్రటరీ ముచ్చకుర్తి కుమార్ ,కార్యవర్గ సభ్యులు రాగం శ్రీధర్ , తో పాటు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి కుంచల సునీత,అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ.శ్రీనివాసరావు,మున్సిఫ్ మేజిస్ట్రేట్ స్వారిక ఉన్నారు. కాగా చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ మహారాష్ట్ర నుండి వస్తు ఎన్టిపిసి విఐపి గెస్ట్ హౌస్ లో మధ్యాహ్న బస్సు చేశారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్జా, ఇతర పోలీసు అధికారులు ఆయనను కలుసుకున్నారు. గెస్ట్ హౌస్ వద్ద పోలీసులు గౌరవ వందనం ఇచ్చారు.

## వి టీ సీ లో సేవలందించినందుకు ఆత్మీయ సత్కారం

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 11 అక్షరం న్యూస్ :**
తమ ఉద్యోగకాలంలో తమకు విదినిర్వహణలో అలసత్వం లేకుండా,ప్రమాదాలబారిన పడకుండా మార్గదర్శనం చేసిన వి.టి.సి.ఇంస్ట్రాక్టర్ నాగేల్లి సాంబయ్య ను ఆదివారం స్థానిక తిలక్ నగర్ లోని నిరీక్షణ మీడియా కార్యాలయంలో సహచరులు ఆత్మీయంగా సత్కరించారు..ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తాము సింగరేణి గనులలో పనిచేసిన కాలంలో తమకు సూపర్ వైజర్ గా ఉన్న సాంబయ్య తాము ప్రమాదాలకు గురికాకుండా ఎన్నో సూచనలు ఇస్తూ ఉండేవారని,వారి సహచర్యంలో తాము ఎంతో నేర్చుకున్నామని అన్నారు,ఈ సందర్బంగా సన్మాన గ్రహీత సాంబయ్య మాట్లాడుతూ ఆత్మీయులనుండి కృతజ్ఞత సత్కారం అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు,ఈ కార్యక్రమంలో కళాకారుడు, క్రీడాకారుడు చంద్రపాల్,కళాకారుడు, మేజిషియన్ మేజిక్ హరి,ఉమ్మడి తెలుగురాష్ట్రాల మేజిషియన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మేజిక్ రాజా,జాన్ ఈవెన్ లు పాల్గొన్నారు

### సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో

## మాతృ దినోత్సవ వేడుకలు

### డి వై సి ఎం ఓ సన్మానించిన లలిత శ్రీ.



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో ఆదివారం అంతర్జాతీయ మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హాస్పిటల్ డివై సీఎంఓ డాక్టర్ అంబిక ను హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చిప్ప లలిత శ్రీ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించారు.మదర్స్ డే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్,డాక్టర్ శ్రీలత, విజయలక్ష్మి నిర్మల అనిత వైద్య సిబ్బంది,స్టాఫ్ నర్సులు, హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీటిసి ఇన్స్టక్టర్ సాంబయ్యకు సన్మానం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 11 పెదపల్లి జిల్లా అక్షరంన్యూస్**
తమ ఉద్యోగకాలంలో తమకు విదినిర్వహణలో అలసత్వం లేకుండా,ప్రమాదాలబారిన పడకుండా మార్గదర్శనం చేసిన వి.టి.సి.ఇంస్ట్రాక్టర్ నాగేల్లి సాంబయ్య ను స్థానిక తిలక్ నగర్ లోని నిరీక్షణ మీడియా కార్యాలయంలో సహచరులు ఆత్మీయంగా సత్కరించారు..ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తాము సింగరేణి గనులలో పనిచేసిన కాలంలో తమకు సూపర్ వైజర్ గా ఉన్న సాంబయ్య తాము ప్రమాదాలకు గురికాకుండా ఎన్నో సూచనలు ఇస్తూ ఉండేవారని,వారి సహచర్యంలో తాము ఎంతో నేర్చుకున్నామని అన్నారు,ఈ సందర్బంగా సన్మాన గ్రహీత సాంబయ్య మాట్లాడుతూ ఆత్మీయులనుండి కృతజ్ఞత సత్కారం అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు,ఈ కార్యక్రమంలో కళాకారుడు, క్రీడాకారుడు చంద్రపాల్,కళాకారుడు, మేజిషియన్ మేజిక్ హరి,ఉమ్మడి తెలుగురాష్ట్రాల మేజిషియన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మేజిక్ రాజా,జాన్ ఈవెన్ లు పాల్గొన్నారు

## నేత్రదాతకు ఘనంగా సంస్మరణ సభ



**ఓదెల/పెద్దపల్లి మే11(అక్షరం న్యూస్)**
ఓదెల గ్రామానికి చెందిన గడ్డం రాజు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా నేత్రదాత స్వగృహంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్కరణ సభ నిర్వహించారు కార్యక్రమానికి సదా ఆశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేర్గు. భీష్మాచారి హాజరయ్యారు సదాశివ ఫౌండేషన్ సభ్యులు కార్యక్రమానికి వచ్చిన బంధు మిత్రులకు నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించి, జ్ఞాపికను నేత్రదాత,తల్లి సరోజన-మధునయ్య అన్న సంపత్ తమ్ముడు వినోద్ లకు అందజేసి అభినందించారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భభీష్మచారి అల్లం సతీష్ క్యాతం వెంకటేశ్వర్లు, బైరి వినోద్, జీడి నవీ.పాల్గొని

# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి..

### టియుసిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి.డి శ్రీనివాసరావు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 11 /తల్లాడ (అక్షరంన్యూస్ )**
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నాలు గు లేబర్ కోర్టులను రద్దు చేయాలని అసం ఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు పెన్షన్ 9000 ఇవ్వాలని స్కీం వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ ను రెగ్యులేషన్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్స్ 20-05- 2025న జరుగు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని టి యు సి ఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి.డి శ్రీనివాసరావు. పిలుపు ఇవ్వడం జరిగింది. ఆదివారం తల్లాడ పట్టణంలోశ్రీరామ కోల్డ్ స్టోరేజీ వద్ద హమాలీ కార్మికులతో సమ్మె పోస్టర్ ఆవిష్కరించి జరిగింది. వారు మాట్లాడుతూ దేశంలో కోట్లా ది మందిలో అసంఘటిత రంగం లో పనిచేస్తు న్నారు. వారికి ఎలాంటి చట్టబద్ధత హక్కులు లేవు కేంద్ర ప్రభుత్వము 29 రకాల చట్టాలని రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకురా వడం అనేది చాలా దుర్మార్గమైనది కార్మికుల ను 12 గంటలు పని చేయాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నాయి ఇప్పటికైనా నరేంద్ర మోడీ ప్రభుత్వము కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని కార్మికులకు ఉపాధి అవ కా శాలు కల్పించాలని అసంఘటిత రంగం లో పని చేస్తున్న వారికి సమాన పనికి సమాన వేతనం సుప్రీంకోర్టు చెప్పిన ప్రకారం 29 వేల రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్స్‌తోని దేశవ్యాప్తంగా జరుగు సమ్మెలో సంఘటిత సంఘటిత రంగంలో పనిచేస్తున్న టువంటి కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు ఇవ్వడం జరిగిందని తెలిపారు.. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో టియుసిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా తల్లాడ బ్రాంచ్ కమిటీ నాయకులు భూక్య బాలు రమేష్ శ్రీను కృష్ణ నాగేశ్వరావు రాము నాగుల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నదే నా ఆకాంక్ష.. దేవుణ్ణి కూడా అదే కోరుకున్నా...

### తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

### శంకరగిరి తండాలో శిఖర, ధ్వజ ప్రతిష్టా మహోత్సవానికి హాజరు..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 11( అక్షరంన్యూస్)**
నేలకొండపల్లి : ప్రతీ ఒక్కరూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నదే తన ఆకాంక్ష అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం శంకరగిరి తండాలో జరిగిన శ్రీ సీతారామ లక్ష్మణ, ఆంజనేయ, శిఖర, ధ్వజ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ప్రజలందరూ ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉండాలని, వివిధ రంగాల్లో ఉన్న వారందరినీ ఉన్నత శిఖరాలకు చేర్చాలని దేవుణ్ణి కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం మంగాపురం తండా తదితర ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకల్లో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు.

## శ్రీ వేల్పుగొండ లక్ష్మినర్సింహా స్వామి గుట్ట చుట్టూ గిరి ప్రదక్షిణ అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు..



**జఫర్ గడ్,మే11,అక్షరం న్యూస్:**
జఫర్ గడ్ మండల కేంద్రంలో రెండవ యాదగిరి గుట్టగా పేరొందిన శ్రీ వేల్పుగొండ లక్ష్మీ నరసింహ స్వామి వెలసిన వేల్పుగొండ గిరిచుట్టూ భక్తుల గిరిప్రదక్షిణ చేసే భక్తుల సంఖ్య క్రమక్రమంగా పెరుగు తుండడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గత ఏడాది కాలంగాప్రతి నెల స్వాతి నక్షత్రం రోజున భక్తులు మొదటగా జఫర్ గడ్ గుట్ట కింద గల రామాలయంలో భక్తులు ప్రార్థనలు జరిపిన అనంతరం పాతూరు మీదుగా గుట్ట చుట్టూ గిరి ప్రదక్షిణ చేస్తున్నారు.మార్గ మధ్యంలో వేల్పుల కాలంలో నిర్మించబడిన విష్ణు ఆలయం,శివాలయంను, హన్ మాన్ విగ్రహాన్ని సందర్శించుకొని తిరిగీ రామాలయంకు చేరుకుంటారు.వరంగల్,కరీంనగర్,హైదరాబాద్ తదితర ప్రాంతాల నుండి భక్తులు గిరిప్రదక్షిణకు వస్తున్నారు.ఇక్కడ గిరిప్రదక్షిణ చేస్తే కోరికలు నెరవేరుతాయని భక్తులు ఈ సందర్భంగా పేర్కొంటున్నారు.ఆదివారం రోజున 100 మంది భక్తులు గిరిప్రదక్షిణ చేయడం జరిగింది.ఈ గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని జఫర్ గడ్ ఉన్నత పాఠశాలలో 1980-1981 చెందిన పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు రామాలయం వద్ద అన్నదాన కార్యక్రమంను ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కారం చూపకుండా అందాల పోటీలేలా...

### బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 11 /వైరా (అక్షరంన్యూస్)**
భారతదేశం - పాకిస్తాన్ యుద్ధంలో ఇదొకటి అందాల పోటీలు ఎవరి కోసం ఎందుకోసమని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు లాకావత గిరిబాబు రాష్ట్ర ప్రభుత్వంపై ఫైరయ్యారు. తెలంగాణ ప్రజలారా ప్రభుత్వ తీరుపై జర ఆలోచించండి. భారతదేశానికి శత్రు దేశం ఐన పాకిస్తాన్ తో యుద్ధం చేస్తుంటే ఇక్కడ తెలంగాణ లో మాత్రం మిస్ వరల్డ్ (అందా) పోటీలను నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈరోజు ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఒకవైపు తెలంగాణ లో విద్యార్థులు అనేక సమస్యలు, ఇబ్బందులు పడుతుంటే, ఇంకోవైపు దేశంలో పాకిస్తాన్ తో యుద్ధం చేస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ముఖ్యమంత్రి కి అందాల పోటీలు నిర్వహించాల్సిన అవసరం ఏంటని ఆయన సూటిగా ప్రశ్నించారు. అందాల పోటీల ద్వారా యువతకు, విద్యార్థులకు, ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తున్నారని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు భారతదేశంలో పాకిస్తాన్ యుద్ధంలో వీర జవాన్లు ఆర్మీలో వీర మరణం పొందతుంటే ఈ తెలంగాణ రాష్ట్రానికి అందాల పోటీ కావాల్సి వచ్చిందా అంటూ ఆయన ఫైర్ అయ్యారు. ఒక వైపు ఆర్మీ జవాన్లు దేశం కోసం యుద్ధం చేస్తుంటే ఈ తెలంగాణ రాష్ట్రంలో మిస్ వరల్డ్ అందాల పోటీలు పెట్టడం చాలా సిగ్గుచేటని రాష్ట్ర ప్రభుత్వంపై అగ్రహాం వ్యక్తం చేశారు.భారతదేశంలో ఏం జరుగుతుంది, రాష్ట్రంలో ఏం జరుగుతుంది తెలంగాణ ప్రజలారా ఇకనైనా ఆలోచించండి అని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఐఎన్టీయూసీ నాయకులు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 11 అక్షరం న్యూస్:**
ఆర్జీ- 3 డివిజన్ సెంటినరీ కాలనీలోని ఐఎన్టియుసి కార్యాలయంలో ఆఫీస్ బాయ్ పనిచేస్తున్న సర్దార్ చందా సింగ్ భార్య ఇటీవల అనారోగ్యంతో ఉండడంతో హైదరాబాద్ లోనీ ఒక ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకువెళ్లగా చికిత్స కోసం 4లక్షలు ఖర్చు అయినది. కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్న వారి పరిస్థితి చూసి చలించిన ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి యూనియన్ నాయకులకు,కార్యకర్తలకు వివరించి ఆర్థికంగా అండగా ఉండాలని పిలుపునివ్వగా వెంటనే స్పందించిన ఐఎన్టియుసి నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి ఆదివారం 34000 రూపాయలు మరియు బ్రాంచ్ సెక్రెటరీ బెల్లం శ్రీనివాస్ 2000 రూపాయల నిత్యవసర సరుకులు ఇట్టి మొత్తంని చెక్కు రూపంలో ఐ ఎన్ టి యు సి ఆఫీసు సెంటీనరి కాలనీలో వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, సెంట్రల్ సెక్రెటరీ ఎల్లంకి రామారావు చేతుల మీదిగా అందివ్వడం జరిగింది.ఆపదలో స్పందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం . ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీలు నరెడ్ల శ్రీనివాసరావు, బెల్లం శ్రీనివాస్, రెసిడెన్షియల్ కమిటీ సభ్యులు సత్రం సమ్మయ్య, ఓసిపి టు వర్క్ షాప్ పిట్ సెక్రెటరీ కే ఎన్ చారి, ఏ ఎల్ పి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సర్వన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# పాత పినపాక గ్రామంలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేస్తున్న...

## ఎంపీ రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే రాగమయి

### బీఆర్ఎస్ ది కమీషన్ల సర్కార్..

### ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి..

### పాత పినపాక లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన..







**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 11/ తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ: గతంలో పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ది పూర్తిగా కమీషన్ల సర్కార్ అని, ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్నామని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం తల్లాడ మండలం పాత పినపాక గ్రామంలో రూ.15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ప్రభుత్వం వేలాది కోట్లతో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తో%శీ%దని తెలిపారు. ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రాంతాల్లో మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. తర్వాత నారాయణపురం, మల్లారం గ్రామాల్లో శుభకార్యాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఇటీవల గ్యాస్ ప్రమాదంలో ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందగా గుత్తికొండ వినోద్ కుమార్ కుటుంబాన్ని సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, తాసిల్దార్ సురేష్ బాబు, ఎస్సై కొండలరావు, తల్లాడ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దీవెన కృష్ణయ్య, సొసైటీ చైర్మన్ లు దిరిశాల నరసింహారావు,తూము వీరభద్రరావు,నాయకులు గుర్రం శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, జక్కంపూడి కిషోర్ , పోట్టేటి జనార్ధన్ రెడ్డి,జిల్లా యూత్ నాయకులు అడపా అనిల్, కటిక కిరణ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ ఎర్రి నరసింహారావు, ఎర్రి కృష్ణారావు, బుజ్జిబాబు మండల ఉపాధ్యక్షుడు వారాల అజయ్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి మధుసూధన్ రావు కి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఘన నివాళి...

వైరా ప్రాంత ప్రజానికం మేలు కొరకు చివరి శ్వాస వరకు పరితపించిన...
నాయకుడు మధుసూధన్ రావు -ఎమ్మెల్యే రాందాస్ నాయక్...



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 11 /వైరా (అక్షరంన్యూస్)**

వైరా మున్సిపాలిటి లాలాపురం వార్డ్ కు చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు సంక్రాంతి మధుసూధన్ రావు గత కొద్ది రోజుల పరమపదించగా ఆదివారం వారి స్వగృహం నందు దశ దిన కార్యంకు హజరై వారి స్మారక స్థూపం వద్ద పూలమాల వేసి జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కలిసి ఘన వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ నివాళులు అర్పించారు.
వారి వెంట రాష్ట మార్క్ పెడ్ మాజీ వైస్ చైర్మెన్ బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, కొనిజర్ల మండల పార్టీ అధ్యక్షులు వడ్డె నారయణరావు, నాయకులు సూరంపల్లి రామారావు, మాజీ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు పమ్మి అశోక్, శంకర్, సిపిఎం పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## తెలంగాణాలో బాగుపడ్డది కల్వకుంట్ల కుటుంబం మాత్రమే

### స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్)మే 11:**

కాంగ్రెస్ ప్రభుత్వం పై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనాపూర్ రిజర్వాయర్ నుండి నవాబుపేటకు వెళ్లే శ్రీమన్నారయణపురం, కంచనపల్లి గ్రామాల మధ్య ప్రధాన కాలువ పూడికతీత పనులను మండలంలోని శ్రీమన్నారయణపురం గ్రామంలోని వాగు వద్ద ఎమ్మె కడియం శ్రీహరి
ఆదివారం పరిశీలించారు. అధికారులు, కాంట్రాక్టర్ సమన్వయంతో పని చేసి వేగంగా పూడికతీత, చెట్ల తొలగింపు పనులను జూన్ 30 నాటికి పూర్తి చేసి జూలైలో రైతులకు సాగు నీరు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కంచనపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియ%శీ%శ్రీహరి మాట్లాడుతూ ప్రధాన కాలువతో పాటు పది డిస్ట్రిబ్యూటరీస్లు, సబ్ కెనాల్లలో పూడికతీత, చెట్ల తొలగింపు. లేవలింగ్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు రెండు పంటలకు గోదావరి జలాలు అందించమే ప్రభుత్వ లక్ష్యమని, రూ.2500 కోట్లతో 5 వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు, కంచనపల్లిలో రూ.85 లక్షల అభివృద్ధి పనులు చేపట్టినట్లు, వచ్చే 3 సంవత్సరాలలో నియోజకవర్గం సంపూర్ణాభివృద్ధి సాధించి రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా నిలుస్తుందని అన్నారు.10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమి లేదని. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరవుతుందని, కొంత మంది కావాలని రాజకీయం చేస్తూ చెత్త మాటలు మాట్లాడుతున్నారని. వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. తెలంగాణాలో బాగుపడ్డది కల్వకుంట్ల కుటంబం మాత్రమేనని. వేల కోట్లఆస్తులు, వందల ఎకరాల భూములు, లగ్జరి ప్యాలెస్లు వారికి ఎలా వచ్చాయని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఎస్ఈ సుధీర్. ఈఈ వినయ్ బాబు,డిఈ రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, లిం గాల జగదీష్ చందర్ రెడ్డి, బొల్లం అజయ్మణికంఠ, లింగాజీ, బొనాశి క్రాంతి కుమార్, మేకల నరేందర్. కోళ్ల రవి. అయితా జయరాములు, బాషమియా, రంగోజు ఈశ్వరయ్య లోనే రవిందర్. రాపోలు రామ్మూర్తి, సిద్దేశ్వర్, గొరిగె రవి, లోనే శ్రావణ్ కుమార్, నీలం యువరాజ్, కొలిపాక మల్లేష్, కావటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది..

నల్ల చట్టాల వల్ల కార్మికులకు కర్షకులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది
..సిపిఎం పార్టీ పోలీట్ బ్యూరో సభ్యులు -బి వి రాఘవులు కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం




**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 11/ వైరా (అక్షరంన్యూస్)**








ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం లాలాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దివంగత నేత సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు సంక్రాంతి మధుసూదన్ రావు సంస్మరణ సభ కార్యక్రమం నిర్వహించారు. సంస్మరణ కార్యక్రమం సందర్భంగా గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రదర్శన చేపట్టారు. అనంతరం గ్రామంలో నిర్మించిన మధుసూదన్ రావు స్మారక స్థూపాన్ని సిపిఎం పార్టీ పోలీట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం ఎంపీ మల్లు రవి జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పోతినేని సుదర్శన్ రావు లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సంస్మరణ సభలో సిపిఎం పోలీట్ బ్యూరో సభ్యులు బి రాఘవులు కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం ఎంపీ మల్లురవి మాట్లాడుతూ దివంగత నేత సంక్రాంతి మధుసూదన్ రావు జిల్లాలో పేదల పక్షాన పోరాడి కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేశారని అన్నారు ఆయన మరణం పార్టీకి తీరని అన్నారు మధుసూదన్ రావు ఆశయాలను నేటి యువత కమ్యూనిస్టులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు ఈనాడు దేశంలో పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని అన్నారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు కార్మికులకు కర్షకులకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందని ప్రజా ఉద్యమాల ద్వారా సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు ఇటీవల కాలంలో భారత దేశ సరిహద్దు జమ్ము కాశ్మీర్లో ఇటీవల కాలంలో ఉగ్రవాదులు దాడులు నిర్వహించి భారతీయులను హతమార్చటం చాలా బాధాకరమని అన్నారు ఆ విషయంలో కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్ దేశంపై యుద్ధం ప్రకటించి ఉగ్రవాదుల స్థావరాలపై దాడులు చేసిందని ఆ విషయంలో కమ్యూనిస్టులు సమర్ధించటం లేదని అన్నారు రెండు దేశాల మధ్య సమన్వయంతో చర్చలు జరుపుకోవాలని యుద్ధం వలన తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందని అన్నారు కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలు తీసుకువచ్చి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్స్ వ్యవస్థలకు కట్టబెట్టిందని అన్నారు కమ్యూనిస్టులు రాజకీయ పార్టీల పోరాటాల ఫలితంగా రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేసిందని మరికొన్ని చట్టాలను మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు నున్న నాగేశ్వరరావు భూక్య వీరభద్రం బొంతు రాంబాబు చలపతిరావు కుటుంబరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాల దుర్గాప్రసాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్లాల్ సిపిఐ జిల్లా నాయకులు ఎర్రబాబు పలు రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి చొరబాటుకు యత్నం.. సాంబా సెక్టార్‌లో ఏడుగురు ఉగ్రవాదులు హతం



శ్రీనగర్: భారత్, పాకిస్థాన్ మధ్య దాడులు, ఎదురుదాడుల వేళ సరిహద్దుల గుండా దేశంలోకి చొరబడేందుకు ముష్కరులు ( యత్నించారు. గుర్తించిన సరిహద్దు రక్షణ దళం వారిని మట్టుబెట్టింది. గురువారం రాత్రి 11 గంటల సమయంలో జమ్ముకశ్మీర్‌లోని సాంబా జిల్లాలో అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి అక్రమ చొరబాట్లకు అనువుగా పాకిస్థాన్ సైన్యం డ్రోన్లు, చిన్నపాటి మిసైళ్లతో దాడులకు పాల్పడింది. ఇదే అదనుగా ఏడుగురు ఉగ్రవాదులు దేశంలోకి చొరబడేందుకు యత్నించారు. గుర్తించిన బీఎస్ఎఫ్ జవాన్లు వారిపై కాల్పులు జరిపి అంతమొందించింది. దీనిని బీఎస్ఎఫ్ ఎక్స్ వేదికగా నిర్ధారించింది.గురువారం రాత్రి 11 గంటల సమయంలో సాంబా జిల్లాలోని అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి చొరబాట్లను బీఎస్ఎఫ్ అడ్డుకున్నదని, ఏడుగురు చొరబాటుదారులను అంతమొందించినట్లు అర్ధరాత్రి ఒంటి గంటకు ట్వీట్ చేసింది.కాగా, చొరబాటుదారులంతా జైషే మహమ్మద్‌కు చెందిన ఉగ్రవాదులు అనుమానిస్తున్నట్లు బీఎస్ఎఫ్ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఇంకా కాల్పులు కొనసాగుతున్నట్లు తెలిపారు.

## రాజౌరీ ఆర్మీ బ్రిగేడ్‌పై సూసైడ్ దాడి.. ఫేక్ న్యూస్ అని పేర్కొన్న ప్రభుత్వం




న్యూఢిల్లీ: జమ్ముకశ్మీర్‌లోని రాజౌరి జిల్లాలో ఆర్మీ బ్రిగేడ్‌పై సూసైడ్ దాడి జరిగినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొన్నది. పంజాబ్‌లోని జలంధర్‌పై డ్రోన్ అటాక్ జరిగినట్లు కూడా వస్తున్న వార్తలను ఫేక్ న్యూస్‌గా కేంద్రం ప్రకటించింది. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఫ్యాక్ట్ చెక్( యూనిట్ దీనిపై వివరణ ఇచ్చింది. ఆర్మీ కంటోన్మెంట్‌పై ఫిదాయిన్ లేదా సూసైడ్ దాడి జరగలేదని పీఐబీ వెల్లడించింది. జలంధర్‌లో డ్రోన్ దాడి కేవలం వ్యవసాయ క్షేత్రంలోని మంటలు మాత్రమే అని పీఐబీ ఫ్యాక్ట్ చెక్ చెప్పింది. జలంధర్ జిల్లా కలెక్టర్ ఎటువంటి డ్రోన్ దాడి జరగలేదని చెప్పినట్లు పీఐబీ పేర్కొన్నది.

మే 8వ తేదీ రాత్రి పది గంటల నుంచి మే 9వ తేదీ ఉదయం 6.30 నిమిషాల వరకు మొత్తం ఏడు వీడియోలను పరిశీలించామని, ఫ్యాక్ట్ చెక్ చేసిన వీడియోలు, వాటి లింక్‌లను సేకరించినట్లు పీఐబీ తెలిపింది. ఇండియాపై మిస్సైల్ దాడి జరిగినట్లు ప్రచారం అవుతున్న ఓ పురాతన వీడియోపై కూడా పీఐబీ క్లారిటీ ఇచ్చింది. వాస్తవానికి ఆ మిస్సైల్ దాడి 2020లో లెబనాన్‌లోని బీరట్‌లో జరిగిన పేలుడు ఘటన అని ప్రభుత్వం పేర్కొన్నది. ఇండియన్ ఆర్మీ పోస్టును పాకిస్థానీ దళాలు ధ్వంసం చేసినట్లు ప్రచారం అవుతున్న మరో వీడియో కూడా ఫేక్ అని ప్రభుత్వం తేల్చింది.భారతీయ సైన్యంలో 20 రాజ్ బెటాలియన్ అనే యూనిట్ లేదని ఫ్యాక్ట్ చెక్ పేర్కొన్నది. కొందరు సోషల్ మీడియా ద్వారా, పాకిస్థాన్‌లోని ప్రధాన మీడియా కూడా..భారత ప్రజల్లో భయాందోళనలు కలిగించే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు పీఐబీ తన స్టేట్మెంట్‌లో పేర్కొన్నది.

## ఓబుళాపురం మైనింగ్ కేసులో శిక్ష.. గాలి జనార్దన్ రెడ్డి శాసన సభ్యత్వం రద్దు



బెంగళూరు: కర్ణాటకకు చెందిన మైనింగ్ వ్యాపారి, బీజేపీ ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డి శాసనసభ సభ్యత్వం రద్దయింది. అనంతపురం జిల్లా ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో హైదరాబాద్ సీబీఐ కోర్టు ఆయనను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. గాలి జనార్దన్ రెడ్డి సహా ఐదుగురికి ఏడేండ్ల జైలు శిక్ష విధించింది. ఈ నేపథ్యంలో ఆయన శాసనసభ సభ్యత్వం రద్దు చేస్తూ కర్ణాటక అసెంబ్లీ ప్రకటించింది. ఈ మేరకు కర్ణాటక విధాన సభ కార్యదర్శి ఎంకే విశాలాక్షి ఉత్తర్వులు జారీ చేసింది.'హైదరాబాద్‌లోని సీబీఐ కేసుల ప్రధాన ప్రత్యేక న్యాయమూర్తి కోర్టు, సీసీ నెం.1 ఆఫ్ 2012లో గంగావతి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కర్ణాటక శాసనసభ సభ్యుడు జి. జనార్దన్ రెడ్డిని మే 6న దోషిగా నిర్ధారించింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 191(1)(ఇ), ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 8 నిబంధనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నాం. ఇది శిక్ష పడిన నాటి నుంచే అమలులోకి వస్తుంది. జనార్దన్ రెడ్డికి విధించిన శిక్షపై ఉన్నత న్యాయస్థానం స్టే విధించకపోతే.. విడుదలైన నాటి నుంచి మరో ఆరేండ్లపాటు అనర్హత కొనసాగుతుంది' అని అందులో పేర్కొన్నారు. గాలి జనార్దన్ రెడ్డిపై అనర్హత వేటు వేసిన తక్షణమే అసెంబ్లీలో ఒక స్థానం ఖాళీ అయ్యిందంటూ నోటిఫికేషన్ విడుదల చేసింది.ఓఎంసీ కేసులు ప్రధాన నిందితుడిగా ఉన్న గాలి జనార్దన్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీలో చేరారు. దీంతో గంగావతి నియోజకవర్గం నుంచి ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించారు. అయితే ఓబుళాపురం కేసులో ఓఎంసీ కంపెనీ, బీవీ శ్రీనివాసరెడ్డి, గాలి జనార్దన్ రెడ్డి, వీడీ రాజగోపాల్, కె.మెఫజ్ అలీఖాన్‌ను హైదరాబాద్ సీబీఐ కోర్టు దోషులుగా తేల్చింది. గాలి జనార్దన్ రెడ్డి సహా ఐదుగురికి ఏడేళ్ల జైలు శిక్ష ఖరారు చేసింది. అలాగే ఒక లక్ష రూపాయల జరిమానా విధించింది.ఓఎంసీ ఆక్రమణలు, అక్రమ మైనింగ్‌పై 2009లో నాటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. 2011లో మొదటి ఛార్జిషీట్ దాఖలు చేసింది. అనంతరం ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి, గాలి జనార్దన్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు మెఫజ్ అలీఖాన్, అప్పటి మంత్రి సబితా ఇంద్రారెడ్డిని నిందితులుగా చేర్చింది. మొత్తంగా ఈ కేసులో 9 మందిని నిందితులుగా చేర్చింది. ఏ1గా బీవీ శ్రీనివాసరెడ్డి, ఏ2గా గాలి జనార్దన్ రెడ్డి, ఏ3గా గనుల శాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్, ఏ4గా ఓఎంసీ మైనింగ్ కంపెనీ, ఏ5గా లింగారెడ్డి, ఏ6 ఐఏఎస్ శ్రీలక్ష్మి, ఏ7గా మెఫజ్ అలీఖాన్, ఏ8గా మాజీ ఐఏఎస్ కృపానందం, ఏ9గా సబితా ఇంద్రారెడ్డి పేర్లను చేర్చింది. ఈ కేసులో భాగంగా నాంపల్లి సీబీఐ కోర్టు 219 మంది సాక్షులను విచారించింది. 3400 పత్రాలను పరిశీలించింది. నా రక్తమూ మరుగుతున్నది.. 1965 ఇండియా పాక్ యుద్ధంలో పాల్గొన్న తెలంగాణ బిడ్డ కెప్టెన్ లింగాల పాండురంగారెడ్డి స్పెషల్ ఇంటర్వ్యూ పహల్గాం ఉగ్ర దాడిని చూస్తే తన రక్తం మరుగుతున్నదని 1965 ఇండియా-పాకిస్థాన్ యుద్ధంలో నేరు గా పాల్గొన్న తెలంగాణ బిడ్డ కెప్టెన్ లింగాల పాండురంగారెడ్డి 'నమస్తే తెలంగాణ' ఇంటర్వ్యూలో చెప్పారు. నాడు ఆయన పాకిస్థాన్ బులెట్లకు ఎదురొడ్డి మరీ శత్రు సైనికులను సంహరించారు. నేటి యుద్ధం సందర్భంగా ఆనాటి తెగువను 'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా మరోసారి ఆయన స్మరించుకున్నారు.

# నా రక్తమూ మరుగుతున్నది..

### 1965 ఇండియా పాక్ యుద్ధంలో పాల్గొన్న తెలంగాణ బిడ్డ కెప్టెన్ లింగాల పాండురంగారెడ్డి స్పెషల్ ఇంటర్వ్యూ



పహల్గాం ఉగ్ర దాడిని చూస్తే తన రక్తం మరుగుతున్నదని 1965 ఇండియా-పాకిస్థాన్ యుద్ధంలో నేరు గా పాల్గొన్న తెలంగాణ బిడ్డ కెప్టెన్ లింగాల పాండురంగారెడ్డి 'నమస్తే తెలంగాణ' ఇంటర్వ్యూలో చెప్పారు. నాడు ఆయన పాకిస్థాన్ బులెట్లకు ఎదురొడ్డి మరీ శత్రు సైనికులను సంహరించారు. నేటి యుద్ధం సందర్భంగా ఆనాటి తెగువను 'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా మరోసారి ఆయన స్మరించుకున్నారు.

ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి తర్వాత మీకు ఏమనిపించింది? ఆ రోజు నా మనసు ఎంత బాధపడిందో నాకే తెలుసు. కొత్తగా పెండ్లయిన జంటను విడదీసి మరీ కాల్చి చంపారని తెలిసిన తర్వాత ఈ వృద్ధాప్యంలోనూ ఓ సైనికుడిగా నా రక్తం మరిగింది.ఒక్కసారిగా నేను అనుభవించిన యుద్ధం కండ్లముందు కదలాడింది. అమాయకులను మతం అడిగి మరీ కాల్చారని టీవీల్లో బాధితులు చెప్పింది విన్న తర్వాత నా మనసు కలిచివేసింది. ఆ దురాగతానికి మన వాళ్ల ప్రతీకారచర్య తప్పకుండా ఉంటుందని అనిపించిం ది. సామాన్య ప్రజలను చంప డం పెద్ద పొరపా టు. ఏకే 47తో అమాయలను మతం అడిగి చంప డం అమానుషం, అనాగరికం కిందకే వస్తుంది. దానికి వాళ్లు కచ్చితంగా అనుభవిస్తారు.

'ఆపరేషన్ సిందూర్'తో మీ మనసు శాంతించిందా?. 'ఆపరేషన్ సిందూర్'తో నేనొక్కడ్నే కాదు, యావత్ భారతం కొంత శాంతించింది. కానీ, శాశ్వత శాంతి కావాలని దేశం మొత్తం కోరుకుంటున్నది. అమాయకులు యుద్ధంలో బలికూడదనే ప్రాథమిక సూత్రం పాటించాలి. మన సైన్యం కూడా ఆపరేషన్ సిందూర్‌లో అదే చేసింది. ఇప్పటికి ఈ ప్రతీకార చర్య సమర్థనీయమే. పాకిస్థాన్ వంటి దేశంతో యుద్ధమంటే ఒకేసారి కొట్టిపడేయాలి. దశలవారీగా యుద్ధం చేయాలనుకోవడం మంచిది కాదు. త్రిముఖ వ్యూహంతో ఒకేసారి కొట్టాలి.మనోళ్ల సన్నద్ధత ఎలా ఉందనిపిస్తున్నది?..మన వాళ్లు చాలా తెలివితో ఆలోచిస్తున్నారు. చాలా గొప్ప విషయం. చాలా సంమయనంతో ముందుకు వెళ్తున్నారు.. అది అభినందించదగిన అంశం. అలా చేయడమంటేనే ముందస్తు సన్నద్ధతో ఉన్నారని అర్థం. ఎలా వెళ్లాలి? సర్‌ప్రైజ్‌గా ఎలా కొట్టాలి? ఎంత గట్టిగా కొట్టాలి? ఎంత తెలివిగా తిరిగి రావాలి? అనే వ్యూహం అందుకు తగిన సాంకేతిక పరిజ్ఞానం మన దగ్గర చాలా ఉంది. అందులో ఎలాంటి అనుమానం లేదు. వాళ్ల ప్రణాళిక వాళ్లకు ఉన్నది. ఈ విష యం మీద మేం తక్కువగా మాట్లాడాలి. 'ఆపరేషన్ సిందూర్'తో దేశమంతా ఒక్కటే మాట మాట్లాడింది. సైనికుడిగా నేను గర్విస్తున్నాను.ఇప్పటి యుద్ధ వాతావరణాన్ని చూస్తుంటే మీకు ఎలా అనిపిస్తున్నది?..ప్రస్తుతం మనం మాట్లాడుకుంటున్న యుద్ధం మీడియా క్రియేట్ చేసిందే. ఏవేవో గ్రాఫిక్స్ పెట్టి.. మన దేశ సరిహద్దుల్లో యుద్ధం జరుగుతున్నట్టు క్రియేట్ చేస్తున్నారు. ఇలా చేయడమంటే ప్రత్యర్థులను మనమే అప్రమత్తం చేసినట్టు అవుతుంది. మనవాళ్లు ప్రతీకార దాడి చేశారు. అది కూడా సాధారణ పౌరులపై కాదు. కేవలం ఉగ్రవాదులు ఉన్న స్థావరాలపైనే దాడులు జరిగాయి. దానిని ఆధారం చేసుకొని కొన్నిచోట్ల పాక్ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నట్టు తెలుస్తున్నది.దవారికి గుణపాఠం చెప్పొద్దంటారా?..అది నూటికి నూరుపాళ్లు జరగాలి. ఇప్పటికే గుణపాఠం చెప్పాం. మళ్లీ కవ్వింపు చర్యలకు పాల్పడితే ఈ సారి మనవాళ్లు చాలా గట్టిగానే కొడతారు. ఆ దెబ్బకు పాక్ విలవిల్లాడటం ఖాయం. చేసేది చేస్తూనే ఉండాలి. కానీ చెప్పుకోవాల్సిన అవసరం లేదు. వెళ్లాలి.. కొట్టాలి.. రావాలి. ఇలాంటప్పుడు ఇజ్రాయెల్ వంటి టెక్నిక్‌ను మనం ఉపయోగించుకోవాలి. వాళ్లు కూడా అంతే టార్గెట్ ఫిక్స్ చేస్తే మాటలు ఉండవు. అన్నీ చేతలే. అమెరికా బిన్‌లాడెన్‌ను కొట్టినట్టు కొట్టాలి. మనవాళ్లు కూడా ఆ టెక్నిక్‌ను ఉపయోగించాలి. ఇప్పుడు కొట్టినదానికంటే మరింత టెక్నిక్‌తో ఫినిష్ చేయాలి.

మీ కాలికి ఇంకా నాటి యుద్ధం మిగిల్చిన జ్ఞాపకం ఉన్నట్టుంది? క్లుప్తంగా చెప్తారా?..1961లో నా మొదటి పోస్టింగ్ డెహ్రాడూన్. మాది ఉమ్మడి వరంగల్ జిల్లా జనగామ దగ్గర నేరుమాల గ్రామం. 1965 ఇండో-పాక్ వార్ ఖేమకరణ్ సెక్టార్‌లో జరిగినప్పుడు నేరుగా యుద్ధంలో పాల్గొన్నా. ఇప్పుడున్న మేజర్ జనరల్ రావత్‌తో కలిసి పనిచేశా. మా ఇద్దరిదీ ఒకటే రైఫిల్. అక్కడ సిపాయిలు మొత్తం గూర్ఖాలే ఉంటారు. ఆఫీసర్లుగా మేము ఉంటాం. అప్పుడు 22 రోజులపాటు యుద్ధం చేశాం. నా కుడి కాలికి బుల్లెట్ తగిలింది. చివరి యుద్ధం 1971లో జరిగింది.

ఆర్మీలో తెలుగువాళ్లు తక్కువున్నట్టున్నరు?.. అవును. మన ఇండియన్ ఆర్మీలో తెలుగు రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యం చాలా తక్కువ. అయితే, మనవాళ్లకే ధైర్యం ఎక్కువ. అందరికంటే చాలా సాహసవంతులు. ఏపీ, తెలంగాణ సైనికులు చాలా ధైర్యవంతులు, తెలివిగల వాళ్లు కూడా. మిగతావారితో పోల్చితే మన వారికి పట్టుదల, మొండితనం చాలా ఉంటుంది. మన తెలుగు రాష్ట్రాల నుంచి ఆర్మీలో ఎక్కువ ప్రాతినిధ్యం ఉండాలి. ఖర్జూరపండ్లు, రొట్టె తిని మాత్రమే యుద్ధం చేశారని విన్నాం నిజమేనా?..అప్పట్లో మేం యుద్ధంలో ఉన్నప్పుడు విజయంపైనే మా దృష్టంతా ఉండేది. ఏం తింటున్నామో, తాగుతున్నామో కూడా తెలిసేది కాదు. ఫుడ్ ఎప్పుడు వస్తుందో కూడా తెల్వకపోయేది. బుల్లెట్లతో పాటు రొట్టె, ఖర్జూర పండ్లు, మామిడికాయ పచ్చడి తీసుకెళ్లే వాళ్లం. ఫుడ్ లేని పక్షంలో రొట్టె మామిడికాయపచ్చడి వేసుకొని తిని వెళ్లేవాళ్లం. ఒక్కోరోజు ఖర్జూరపండ్లు తిని కొట్లాడేవాళ్లం. తెలుగువాడు తెలుగువాడే. అప్పట్లో మా ధైర్యమే వేరు. నాతో పాటు ఆ యుద్ధం చేసిన వారిలో ముగ్గురం బతికే ఉన్నాం.అప్పటి యుద్ధ సాంకేతికత.. ఇప్పటి ంకేతికత చూస్తే మీకు ఏమనిపిస్తుంది?..యుద్ధ పరికరాల్లో అంచనా వేయలేనన్ని మార్పులు వచ్చాయి. యుద్ధపరంగా సాంకేతికతను సమకూర్చుకోవడంలో, అత్యాధునిక ఆయుధాలను తయారు చేసుకోవడంతో మనకు మనమే సాటి. సైనికుల్లో ఎడ్యుకేషన్ పెరిగింది. టెక్నాలజీని బాగా వాడుతున్నారు. యుద్ధంలో ఆర్టిఫిషియల్ సాంకేతికత పెరిగింది. యుద్ధమంటే ఇప్పుడు మరోలా ఉంటున్నది. మిగతా దేశాలతో పోల్చితే భారత్ చాలా మెరుగ్గా ఉంది. కాబట్టి కొడితే ఒకేసారి గట్టిగా కొట్టాలనేది నా అభిప్రాయం. చర్యకు ప్రతిచర్య తప్పదు.. జైహింద్.అప్పటి యుద్ధానికి, ఇప్పటి యుద్ధాలకు మీరు ఎలాంటి తేడా గమనించారు?..అప్పుడు సైనికులే ఫేస్ టు ఫేస్ యుద్ధాలు చేసేవారు. చనిపోతే యుద్ధాల్లో సైనికులు చనిపోయేవారు. ఏ దేశాలు కూడా పౌరుల జోలికి వెళ్లేవి కాదు. చాలా తక్కువ ఘటనల్లో అప్పుడు సాధారణ పౌరులు చనిపోయిన ఘటనలు ఉన్నాయి. కానీ, ఇప్పుడు యుద్ధం వేరు. యుద్ధం డెఫినిషన్ వేరు. ఇప్పుడు యుద్ధం జరిగితే సాధారణ పౌరులు ఎక్కువగా చనిపోయే అవకాశం ఉంది. భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉంది. 1965లో యుద్ధం చేసినప్పుడు మేం సైనికులుగానే తలపడ్డాం.ఒకవేళ పాకిస్తాన్ నేరుగా యుద్ధానికి వస్తే పరిస్థితి ఏంటి? ఎలా ఎదుర్కొంటే త్వరగా విజయం సాధించొచ్చు?.. పాకిస్తాన్ నేరుగా యుద్ధానికి వస్తే ఆ దేశానికి పెను నష్టం వాటిల్లుతుంది. మన దగ్గరున్న ఆయుధ సంపత్తి, సాంకేతిక పరిజ్ఞానం ముందు ఆ దేశం ఎటూ తలపడబోదు. మన మీదకు నేరుగా వస్తే మాత్రం నాది ఒక్కటే సూచన. త్రివిధ దళాలు ఒకేసారి యుద్ధరంగంలోకి దిగితే చాలా త్వరగా విజయం మనం సొంతం అవుతుంది. మన వైపు నష్టం తక్కువగా ఉంటుంది. అటువైపు పూర్తిగా తుడిచిపెట్టుకొని పోతుంది. ఆ విషయం పాక్‌కు కూడా తెలుసు. ఇప్పటికే మనవాళ్లు నైతికంగా నీళ్లు, ఎగుమతులు, దిగుమతులు, వాణిజ్యం వంటి అన్నింటిని ఆపేసి పరోక్షయుద్ధంలో విజయం సాధించారు కూడా.

## కోర్టు ధిక్కారం- డిప్యూటీ కలెక్టర్ కు సుప్రీం షాక్



**వెలగపూడి:** ఏపీ హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన డిప్యూటీ కలెక్టర్ విషయంలో సుప్రీం కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. డిప్యూటీ కలెక్టర్‌ను ఎమ్మార్వోగా డిమోషన్ చేస్తూ సుప్రీం తీర్పునిచ్చింది. డిప్యూటీ కలెక్టర్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తాము చట్టానికి అతీతులమన్న భావనను ప్రభుత్వ అధికారులు తగ్గించుకోవాలని వ్యాఖ్యలు చేసింది. హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించినందుకు అమరావతి, విజయవాడ , తీహార్.. ఏ జైలుకు వెళ్లాలో డిప్యూటీ కలెక్టరే నిర్ణయించుకోవాలని సూచించింది. ఉద్దేశపూర్వకంగా ఉత్తర్వులను పాటించకపోవడంతో డిప్యూటీ కలెక్టర్‌కు ఏపీ హైకోర్టు రెండు నెలల జైలుశిక్ష విధించింది. ఏపీ హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాలు చేశారు డిప్యూటీ కలెక్టర్. ఈ పిటేషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది.2013 డిసెంబర్ 11న గుంటూరులో ఒక ప్రాంతంలో ఆక్రమణలను తొలగించవద్దని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను డిప్యూటీ కలెక్టర్ ధిక్కరించారు. అప్పట్లో తహసీల్దార్‌గా ఉన్న ఆ అధికారి హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించి 2014లో ఆక్రమణలు తొలగించారు. దీంతో ప్రస్తుతం డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన ఆ తహసీల్దార్‌కు ఏపీ హైకోర్టు రెండు నెలల జైలు శిక్ష విధించింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ డిప్యూటీ కలెక్టర్ సుప్రీంను ఆశ్రయించిగా%ొ% గత సోమవారం విచారణ జరిపింది ధర్మాసనం. విచారణలో డిప్యూటీ కలెక్టర్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు జస్టిస్ బీఆర్ గవాయ్.

## కొత్త విమాన సర్వీసులు.. రామ్మోహన్ నాయుడు



వెలగపూడి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి బెంగళూరు, భువనేశ్వర్, అబుదాబికి విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. విమానయాన సర్వీసుల విస్తరణతో రాష్ట్రమంతటా కనెక్టివిటీని పెంచేందుకు కొత్త విమానాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. విశాఖ %-% అబుదాబి మధ్య జూన్ 13 నుంచి, విశాఖ- భువనేశ్వర్ విమాన సర్వీసు జూన్ 12 నుంచి, విజయవాడ- బెంగళూరు మధ్య ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసులు జూన్ 2 నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు

## ఆకుల తులసి సత్యనారాయణ కుమారుని వివాహ వేడుకలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎంపి రఘురాం రెడ్డి ,టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 11 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: పట్టణం లోని లక్ష్మిప్రశన్న ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న ఆకుల తులసి సత్యనారాయణ,లక్ష్మీ ప్రసన్న దంపతుల కుమారుని వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణరాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి , టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు , అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఎచ్.సీఎల్ టెక్ బీ ప్రోగ్రాం ద్వారా ఉద్యోగ అవకాశము

**-కోఆర్డినేటర్ క్రాంతి కుమార్**

చొప్పదండి పట్టణములోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఈనెల 14.05.25 బుధవారం రోజున ఉదయం 10 గంటలకు 2024, 2025 సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసుకున్న ఎంపీసీ,సీఈసీ,బైపీసీ, ఒకేషనల్ లో 750 మార్కుల పైన సాధించిన విద్యార్థులకు ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ క్రాంతి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో సెలెక్ట్ అయిన విద్యార్థులు ఉద్యోగం తో పాటు డిగ్రీ చదివే అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. వచ్చేటప్పుడు ఎస్ఎస్సి,ఇంటర్ ,ఆధార్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో,స్ , ఆండ్రాయిడ్ మొబైల్ తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 6303207394/ 9000424504 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

## యర్రా ప్రకాష రావు కుమారుని రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 11 (అక్షరంన్యూస్)

సత్తుపల్లిలి: పట్టణంలోని రాణి సెలబ్రేషన్స్ లో జరిగినటువంటి యర్రా ప్రకాష రావు,శ్రీమతి లక్ష్మి దంపతుల కుమారుని రిసెప్షన్ వేడుకలో పాల్గొని వధువు, వరులను ఆశీర్వదించిన తెలంగాణరాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబుఅశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ . కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## 9 వ వార్డు క్రికెట్ ఆటగాళ్లకి స్పోర్ట్స్ టీ షర్ట్స్ పంపిణీ చేసిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్

- **సీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా పంపిణీ చేసిన**
- **చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్**




చొప్పదండి /కరీంనగర్,మే 11 (అక్షరం న్యూస్)చొప్పదండి మండల కేంద్రము లో జరుగుతున్న చొప్పదండి ప్రీమియర్ లీగ్ సీజన్ – 4 క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా చొప్పదండి పట్టణం లోని 9వ వార్డ్ ఆటగాళ్లకు స్పోర్ట్స్ టి షర్ట్స్ ను చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమం లో 9వ వార్డ్ నాయకులు, ఆటగాళ్ళు అభిమానులు, యువకులు పాల్గొన్నారు.

## గరిగంటి నాగలక్ష్మణరావు కుమారుని వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొన్న టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 11 (అక్షరంన్యూస్)

వేంసూర్: భీమవరం గ్రామంలో జరిగినటువంటి గరిగంటి నాగలక్ష్మణరావు, పుల్లమ్మ దంపతుల కుమారుని వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను అక్షింతలు వేసి టిజీ ఐడిసీ చైర్మన్ శ్రీ మువ్వా విజయబాబు ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తను, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.


## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి, టిజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 11 (అక్షరంన్యూస్)

వేంసూరు: మొద్దులగూడెం గ్రామం లో జరుగుతున్న నాయుడు అప్పారావు(లేటు), నాగరాణి దంపతుల కుమారుని వివాహ రిసెప్షన్ వేడుక లో పాల్గొని వధువు వరులను తెలంగాణరాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ వారు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు..

## గోపాలపేటలో బుగ్గవాగు బ్రిడ్జి, మెటల్ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని ఎంపీ, ఎమ్మెల్యేకు వినతి..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 11 /తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని గోపాలపేట గ్రామంలో గోపాలపేట నుండి మేడేపల్లి రోడ్డు వరకు బుగ్గవాగు మీద బ్రిడ్జి, మూడు కిలోమీటర్లు మెటల్ రోడ్డుకు 4 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ కు నాయకులు, రైతులు ఆదివారం వినతిపత్రం అందించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు కె.వి ఆధ్వర్యంలో గ్రామ నాయకులు, రైతులు వినతిని అందించారు. బ్రిడ్జి లేకపోవడంతో రైతులు, స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారని వినతిలో పేర్కొన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నిధులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎంపీ, ఎమ్మెల్యే నిధులు మంజూరయ్యే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, తెదేపా తల్లాడ మండల అధ్యక్షుడు కూచిపూడి వెంకటేశ్వరరావు, నాయకులు పేరసాని వెంకటేశ్వర్లు, రాయల సీతారామారావు, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టరు, అమరనేని సత్యనారాయణ, పిన్ని హరీష్, తాళ్లూరు ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## శిలా జీవధ్వజ - యంత్ర - విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్న టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 11 (అక్షరంన్యూస్)

పెనుబల్లి: గుర్వాయిగూడెం గ్రామస్తులు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం లో తలపెట్టిన శ్రీ శీతలాపరమేశ్వరి, శ్రీ ముత్యాలమ్మ, శ్రీ పోతురాజు స్వామి శిలా జీవధ్వజ – యంత్ర – విగ్రహ ప్రతిష్టా మహోత్సవ పూజ, అన్నదాన కార్యక్రమం లో టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.





# తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు , ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 11 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలో ఆదివారం ఖానాపురం హవేలీ ప్రశాంతి నగర్ లో తెలంగాణ జన సమితి జిల్లా పార్టీ కార్యాలయాన్ని తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు , ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ప్రారంభించి కొలిపాక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొని మాట్లాడారు . ఉద్యమకారులు ఎవ్వరు ఐధైర్యపడొద్దు . కేసీఆర్ చెప్పిన మోసపూరిత మాటల వల్లే ఈ రోజు ప్రతిపక్షం లో ఉండటానికి కారణం . ఖమ్మం జిల్లా లో క్రియాశీలక పాత్ర పోషించడమే మన పార్టీ ముందు ఉన్న లక్ష్యం అని కోదండరాం కార్యకర్తలకు పిలుపునిచ్చారు . విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్న నాయకులకు ఎప్పుడు ప్రాధన్యత ఉంటుందన్నారు . కోట్లాడి తెలంగాణ తెచ్చిన దాంట్లో మనం ముందు వరసలో ఉన్నాం అని ఇపుడు చివరి వరుసలోకి నెట్టివేయబడ్డదానికి కారణం గతపాలకుల కుటీలత్వమే కారణం అన్నారు . జై తెలంగాణ అంటే ఆనాడు నవ్విన వాళ్ళు ఉన్నారని

కొందరు ఆంధ్ర నాయకులు హేళన చేసి అవమానిస్తే రక్తం సల సల మసీలేదని గుర్తుచేశారు . ఎంత అవమానించినా మొక్కవోని దీక్షతో పోరాడమని , ఎంతోమంది ప్రాణత్యాగాల ఫలమే తెలంగాణ రాష్ట్రం సాధ్యం అయిందన్నారు . నిప్పు కొరకాస్ లాగా మండి బలిదానాలు చేసుకున్న విద్యార్థులు ఎందరో ఈ రాష్ట్రం కోసం పోరాడితే ఈనాడు ఏదో పదవులు ఆశించి ఆనాడు పోరాడలేదని ప్రచారాలు చేయడం కేసీఆర్ కుటుంబం పనిగా పెట్టుకుందన్నారు . తెలంగాణ వస్తె బ్రతుకుతో పాటు బ్రతుకుదెరువు ఉంటది అనుకున్నాం కానీ

తెలంగాణ వచ్చినాక మనల్ని పక్కకు నెట్టేశారని ఆవేదన వ్యక్తంచేశారు . తెలంగాణ ను పక్కకు పెట్టీ భారత పార్టీ పెట్టుకున్నరు ఇంత పోరాడినందుకు కనీసం ఇల్లు అయినా ఇస్తారనుకున్నాం కానీ ఇవ్వలేదని అన్నారు . ఈ ప్రభుత్వంలో కాస్త గుర్తింపు వచ్చిందని కౌన్సిల్ లో కూడా ఉద్యమ కారులు గురించి లేవనెత్తాను అన్నారు . ప్రతి ఉద్యమ కారుడికి 250 గజాల జాగా ఇస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు . ఉద్యమ కారుల మిగిలిన దానికి కూడా పోరాడాల్సిన అవసరమే ఉన్నది .

మన ఆకాంక్ష ను ప్రభుత్వానికి తెలిజేస్తా , హామీ అమలు అయ్యేలా ప్రయత్నం చేస్తానని తెలిపారు . ఉద్యమ రికార్డు ను కాపాడాల్సిన అవసరం ఉందని

కేసీఆర్ పాత్ర లేదని అనను కానీ , ఆయన పాత్ర తక్కువఅనిసకల జనుల పోరాట ఫలమే తెలంగాణ సాధ్యం అయిందన్నారు . చరిత్ర వక్రీకరించబడుతుంది , దాన్ని మనం మార్చాలని కేవలం కేసీఆర్ మాత్రమే తెలంగాణ సాధకుడని , ఉధ్యామకారులను హేళన చేసి బలవంతంగా పక్కకు నెట్టివేశారని వివరించారు . పార్టీ ఐతే పెట్టాం కానీ , డబ్బుల తో నిండిపోయిన ఈ రోజుల్లో నెట్టుక రాలేకపోతున్నామని రాజకీయాలు డబ్బు చుట్టూ కాకుండా ప్రజల చుట్టూ తిరగాలని కోరుతున్నట్లు ప్రకటించారు . ఖచ్చితంగా రాజకీయాలు మారాలని

జిల్లాలో , రాష్ట్రం లో మా బలం తక్కువే అయినా 7 ఏళు గడిచినా కూడా దుకాణం బంధు మాత్రం చేయలేదన్నారు . కాళేశ్వరం వద్దు అన్నా కేసీఆర్ వినలేదన్నారు .

కరెంట్ కొనుగోలులో కూడా లోపాలున్నాయన్నాం . ఇపుడు మేము చెప్పింది నిజం అయిందని స్పష్టం చేశారు . పని చేసుకుంటూ పోతే ఫలితం అదే వస్తుందని

100 ఏళ్ళు పోరాడితే గాని దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని మనషులుగా మిగలాలి డబ్బులుగా , భూములుగా కాదన్నారు . 7 ఏళ్లలో చాలా నిస్పృహకు గురయ్యం కానీ మూత వేసుకోలేదని ఎక్కడో ఒక దగ్గర లక్ష్యాన్ని చేరుకుంటాం అని కార్యకర్తల్లో మనోధైర్యం కల్పించాలని నాయకులకు సూచించారు . త్వరలో విస్తృత స్థాయి సమావేశం ఉంటుందని నిరుద్యోగం ఈ జిల్లాలో బాగా ఉందని , ఉపాధి అవకాశాలు లేక మాదక ద్రవ్యాలకు , డ్రగ్స్ కు అలవాటు పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని అన్నారు . కుల గణన గొప్ప విషయం అని కష్టం లేకపోతే ఫలితం ఉండదు . మా కష్టానికి ప్రతిఫలమే తెలంగాణ రాష్ట్రం మేమే , మాకే అంటే కుదరదు మానవీయ మార్చేందుకు మీరందరూ కలసి రావాలి . వారం రోజుల్లో జిల్లా కమిటీ ప్రకటిస్తాం అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ గోపగాని శంకర్రావు , తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులుగా షేక్ సర్దార్ హుస్సేన్ , తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్ , రాష్ట్ర యువజన సమితి రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలీం పాషా , తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కేవీ కృష్ణారావు , ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పసుపులేటిన ఆసరయ్య , ఖమ్మం నగర నాయకులు ఎస్కే మహబూబ్ బాషా , జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రసాద్ , వైరా నియోజకవర్గ నాయకులు ఎస్కే అక్బర్ , డేవిడ్ తదితరులు పాల్గొన్నారు .

# చల్లా నరేందర్ రెడ్డి గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన మంత్రి పొంగులేటి, ఎంపీ ఆర్ఆర్ఆర్..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 11 (అక్షరంన్యూస్)

ఖమ్మం: ఖమ్మం నగర కాంగ్రెస్ నాయకులు చల్లా రామకృష్ణ రెడ్డి సోదరుడు చల్లా నరేందర్ రెడ్డి ముస్తఫా నగర్ లో అత్యాధునిక హంగులతో నూతనంగా గృహాన్ని నిర్మించుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం నిర్వహించిన గృహ ప్రవేశ కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. చల్లా నరేందర్ రెడ్డికి అభినందనలు తెలిపి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు.

# తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలోని మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం కు వినతి పత్రం ..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 11 (అక్షరంన్యూస్)

ఖమ్మం లో తెలంగాణ జనసమితి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడానికి వచ్చినటువంటి తెలంగాణ జనసమితి పార్టీ అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ను తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు కలిసి తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలోని మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందించారు . తెలంగాణ రాష్ట్రంలో సుమారు 2000 మంది మీటర్ రీడింగ్ కార్మికులు పనిచేస్తున్నారని , ప్రభుత్వ సంస్థ అయిన విద్యుత్ సంస్థల్లో దాదాపు 23 సంవత్సరాల నుండి మీటర్ రీడింగ్ తీసే పనిని చేస్తూ సంస్థకు ఆదాయాన్ని సమకూరుస్తూ , అత్యంత ముఖ్యమైన విధులు నిర్వహించడం జరుగుతుందని , సంవత్సరాలుగా సదరు సంస్థలు మా సేవలను వినియోగించుకుంటున్నాయి కానీ మాకు తగిన న్యాయం చేయడం లేదని , తెలంగాణ రాష్ట్రం వస్తే మా జీవితాలు బాగుపడతాయని , తెలంగాణా రాష్ట్రం కోసం అన్ని సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు అన్ని రకాల ఉద్యమాల్లో పాల్గొనడం జరిగిందని , గత ముఖ్యమంత్రి కి ఎన్నిసార్లు విన్నవించినా మా సమస్యలను ఏ మాత్రం ఖాతరు చేయలేదని , తెలంగాణా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపిస్తూ బంగారు తెలంగాణాను సాధించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని , కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఉండి ఎంఎల్సీగా ఉన్న తమరు మా యొక్క సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని భావిస్తున్నామని అన్నారు . పీసురేటు విధానం రద్దు చేయాలి , నెలవారీ పని దినాలు కల్పించి కనీస వేతనాలు ఇవ్వాలి , ఈపీఎఫ్ , ఈఎస్ఐ లతో పాటు ఉద్యోగ భద్రత కల్పించి మా 2000 కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో టిజిఎన్ పి డి సి ఎల్ అధ్యక్షులు వెలిచేటి రాజా , రాష్ట్ర ఉపాధ్యక్షులు వేమూరి వీరయ్య , నాగేశ్వరావు , అనిల్ , మల్లేశ్వరరావు , వంశీ , నాగార్జున , బాలు , నరేష్ , నవీన్ , మధు తదితరులు పాల్గొన్నారు .

# పలు వివాహ శుభకార్యాలలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 11 (అక్షరంన్యూస్)

కామేపల్లి శివారు పెద్ద లక్ష్య తండా వాస్తవ్యులు జరపల బద్రు పద్మ ల కుమార్తె పావని. పండితాపురం గ్రామానికి చెందిన అరవ గోవిందు నాగమణిల పుత్రిక భవ్య శ్రీ. పండితాపురం గ్రామానికి చెందిన చల్లా వీరన్న కుమార్తె నవ్య. ఖమ్మం పట్టణ వాస్తవ్యులు కోడి లింగయ్య సుభద్ర ల కుమారుడు సందీప్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జగ్గారం గ్రామస్థులు భారీ ఉప్పలయ్య ఉమాల కుమార్తె అనూష ల వివాహ కార్యక్రమాల్లో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని అక్షింతలు వేసి, సాంప్రదాయాలు కనుగుణంగా పెద్దల ఎదుట ఒక్కరైన మీరు అన్యోన్య దాంపత్యంతో పది కాలాలపాటు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అజ్మీర రాందాస్. సుమన్. బొమ్మగాని పిచ్చయ్య. పల్లె ఉపేందర్ రావ్. చింతల వెంకటేశ్వర్లు. అరవ లాల్ కృష్ణ బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ఐ డొనేషన్ సర్టిఫికెట్ అందజేత..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 11 /వైరా (అక్షరంన్యూస్)

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తారీఖున కీర్తిశేషులు సంక్రాంతి మధుసూదన్ రావు కుటుంబ సభ్యులు సహకారంతో మధుసూదన్ రావు నేత్రాలను ఐ డొనేషన్ ఖమ్మం నేత్ర నిధికి అందించారు.ఆదివారం లాలాపురం గ్రామంలో మధుసూదన్ రావు స్తూపం ఆవిష్కరణ సంస్మరణ సభ సందర్భంలో సిపిఎం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు రాష్ట్ర నాయకులు తమ్మినేని వీరభద్రం బొంతు రాంబాబు మల్లంపాటి వీరభద్రం చిలకపాటి హనుమంతరావు ఆధ్వర్యంలో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు టెక్నీషియన్ ఎం నాగేశ్వరరావు ఐ డొనేషన్ సర్టిఫికెట్ను ఈరోజు వారి కుటుంబ సభ్యులు సంక్రాంతి రవికుమార్ కు అందించారు.

# ఉప్పలమ్మ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు..





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 11 /వైరా (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ 14 వ వార్డు చెందిన గొడ్డు గొర్ల ఉపేందర్ ఎల్లమ్మ ఉప్పలమ్మ కార్యక్రమంలో వైరా టౌన్ బీఆర్ఎస్ నాయకులు కొమ్ము విజయ్ వారితో పాటు వలందాస్ రవి గొల్లవారి నాగరాజు కొమ్ము రామ్, బానోత్ శశి, రోహిత్, ఆటో ఫైనాన్స్ అధినేత రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ హబ్ ను సందర్శించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**క్రీడాకారులకు ఏర్పాట్లు బాగున్నాయని నిర్వాహకులు బోడేపూడి రాజాకు అభినందన ..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 11 (అక్షరంన్యూస్)

ఖమ్మం: నగరంలోని ఎస్ఆర్ గార్డెన్స్ సమీపంలో నూతనంగా ప్రారంభమైన స్పోర్ట్స్ హబ్ ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి ఆదివారం రాత్రి సందర్శించారు. నిర్వాహకులు బోడేపూడి రాజా స్వాగతం పలికి.. స్పోర్ట్స్ హబ్ ప్రత్యేకతలు వివరించారు. ఎంపీ స్వయంగా.. ఆ ప్రాంగణమంతా కలియతిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. క్రీడాకారుల కోసం.. ఓపెన్ స్విమ్మింగ్ పూల్, అధునాతన సౌకర్యాలతో జిమ్, ఇతర క్రీడా ఏర్పాట్లు చేయడం ఎంతో బాగుందని.. నిర్వాహకులు బోడేపూడి రాజాను అభినందించారు. ఔత్సాహిక క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. స్పోర్ట్స్ హబ్ ప్రయత్నం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ వెంట రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రౌన్ రైస్ లేదా వైట్ రైస్.. ఆరోగ్యానికి ఏది మంచిదో తెలుసా..



ఆహారంలో బియ్యం ఒక ముఖ్యమైన భాగం. బియ్యంలో పలు రకాలు ఉంటాయి అని అందరికి తెలిసిందే. అందులో వైట్ రైస్, బ్రౌన్ రౌస్ కూడా ఉంటాయి. ఈ రెండూ కూడా ఆరోగ్యానికి మంచివే. కానీ, ఈ రెండింటిలో ఆరోగ్యానికి ఏది ఎక్కువ మేలు చేస్తుంది? బ్రౌన్ రైస్ లేదా వైట్ రైస్ ఏ బియ్యంలో ఎక్కువ పోషకాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం..

**బ్రౌన్ రైస్ - వైట్ రైస్ మధ్య తేడా**

బ్రౌన్ రైస్ ఒక తృణధాన్యం. ఇది మూడు భాగాలుగా ఉంటుంది. బయటి పొర అయిన ఊకలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. మధ్య భాగంలో కార్బోహైడ్రేట్లు ఉంటాయి. విటమిన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఖనిజాలు లోపలి భాగంలో కనిపిస్తాయి. అయితే, తెల్ల బియ్యంలో స్టార్చ్ మాత్రమే మిగిలి ఉంటుంది. తెల్ల బియ్యం త్వరగా ఉడుకుతుంది కానీ బ్రౌన్ రైస్ కంటే తక్కువ పోషకాలను కలిగి ఉంటుంది.

**పోషకాలు**

తెల్ల బియ్యం కంటే బ్రౌన్ రైస్‌లో ఎక్కువ ఫైబర్, విటమిన్లు ఉంటాయి. బ్రౌన్ రైస్‌లో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. బ్రౌన్ రైస్‌లో మెగ్నీషియం లభిస్తుంది, ఇది కండరాలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. బ్రౌన్ రైస్ కంటే వైట్ రైస్‌లో తక్కువ పోషకాలు ఉంటాయి.

## వడదెబ్బకు.. జాగ్రత్తలే మందు

**హైదరాబాద్ సిటీ: బయట ఎండ మండిపోతోంది. ఇటీవల రెండు, మూడు రోజుల నుంచి ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల వరకు నమోదవుతోంది. దీంతో ఉదయం పది గంటలకే సూరీడు సెగలు పుట్టిస్తున్నాడు. ఇక మధ్యాహ్నం, సాయంత్రం టెంపరేచర్‌తో వడదెబ్బ బారిన పడే అవకాశం ఉంది. దాని నుంచి బయటపడాలంటే ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. బీపీ, షుగర్ పెషంట్లు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని చెబుతున్నారు. బయటికి వెళ్లేవారు టోపీలు తదితర రక్షణ వస్తువులు వాడాలని పేర్కొంటున్నారు. ఆమేరకు కథనం.**



వడదెబ్బ లక్షణాలు ఎండలో తిరగడం వల్ల శరీరంలో సమతుల్యత లోపిస్తుంది. శరీరం నుంచి మెదడకు వ్యవస్థ కణజాలానికి అవసరమైన ఎనర్జీ తగ్గుతుంది. ఎండలో తిరిగిన వారి శరీరం నియంత్రణ కోల్పోయి ఉష్ణోగ్రత పెరుగుతుంది. చర్మం సాగిపోయే గుణం వచ్చి ముడతలుగా తయారు కావడం.

**ఇది తగిలితే..**

వడదెబ్బ తగిలి సొమ్మసిల్లిన వ్యక్తిని చల్లని ప్రదేశానికి తరలించాలి. గాలి, వెలుతురు ప్రసరించే ప్రదేశాల్లో పడుకోబెట్టాలి. వేసుకున్న దుస్తులను తొలగించి, నీటితో తడిపిన బట్టతో శరీరాన్ని తుడవాలి. ఉప్పు, పంచదార కలిపిన నీళ్ల, కొబ్బరి నీళ్లను తాగించాలి. కొందరికి వడదెబ్బ తగిలినప్పటికీ చెమట రాదు, ఇటువంటి వారు ఎక్కువ నీళ్లు తాగాలి. వాంతులు, విరేచనలు అవుతుంటే నీరు తాగిస్తూనే ఉండాలి. రోగి పరిస్థితిని బట్టి వైద్యుడిని సంప్రదించాలి. కొందరిలో ఫిట్స్ రావడం, కోమాలోకి జారుకోవడం ఉత్పన్నమైతే ఆస్పత్రికి తరలించాలి.

**ఆహారం ఇలా..**


ఆకు కూరలు, కూరగాయాలు ఎక్కువగా తీసుకోవాలి. కీర, దోస, పుచ్చ తినడం మంచిది. లేదా ఈ తరహా జ్యూస్ తాగాలి. బిర్యాన్ని, మాంసం, చికెన్, చేపలు, గుడ్డు వంటి వాటికి దూరంగా ఉండాలి. కాఫీ, ధూమ, మద్యపానం, ఫాస్ట్‌ఫుడ్, నూనే ఆహార పదార్థాలు తీసుకోవద్దు. కారం, పచ్చళ్లు, కొన్ని రకాల పప్పులను తక్కువ గా వినియోగించాలి. తెలికగా జీర్ణమయ్యే ఆహారాన్నే తీసుకోవాలి. ఫ్రిజ్‌లో పెట్టిన ఆహార పదార్థాలు తీసుకోవద్దు. అన్ని రకాల పండ్లను తీసుకోవాలి. తాజాగా ఉండే ఆహారం తీసుకోవాలి.

**బయటకు వెళ్తున్నారా..**

ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు బయటకు వెళ్లపోవడం మంచిది. తప్పనిసరి అయితే సాధ్యమైనంత వరకు ఎక్కువ నీటిని తాగాలి. ఎక్కడ పడితే అక్కడ పండ్ల రసాలు, చెరుకు రసాలు, నీరు తాగవద్దు. రోడ్డు మీద అమ్మె తినుబండారాలు తినవద్దు. ఎండకు రక్షణగా గొడుకు, టోపీలు, హెల్మెట్‌ను ధరించాలి. బయటకు వెళ్లినప్పుడు బిగువైన దుస్తులు కాకుండా, వదులుగా ఉండే వాటిని వాడాలి. మంచినీటి బాటిల్‌ను వెంట ఉంచుకోవాలి. తరుచూ తాగుతుండాలి.

**అపస్మారక స్థితిలో ఆస్పత్రులకు..**

డిహైడ్రేషన్.. బీపీ తగ్గిపోయి, మధుమేహ బాధితుల్లో షుగర్ పెరిగి ఆస్పత్రికి వస్తున్నారు. కొంత మంది సొమ్మసిల్లి ఉండడం, కన్ఫ్యూజన్‌గా ఉండడం, అపస్మారక స్థితిలో ఆస్పత్రికి వస్తున్నారు. ఎండ ఇబ్బందులతో రోజుకు ఓపీకి పది మంది వరకు చికిత్సలు అందిస్తుండగా, మరో ఐదుగురు వరకు అడ్మిట్ చేసుకోవాల్సి వస్తుంది. 104, 105 జ్వరం తీవ్రతో ఇబ్బంది పడుతున్నారు బీపీ బాధితులు వైద్యుల సలహా మేరకు డోసు తగ్గించుకోవాల్సి ఉంటుంది.



## రాత్రి పడుకునే ముందు ఈ పనులు చేస్తే హాయిగా నిద్రపోతారు..

ఈ మధ్య కాలంలో చాలా మంది నిద్రలేమి సమస్యతో ఎక్కువగా బాధపడుతున్నారు. దీని వల్ల పలు అనారోగ్య సమస్యలు కూడా వస్తాయి. ఇందుకు కారణం మన జీవనశైలి కూడా కావొచ్చు. కాబట్టి, మనం ఆరోగ్యంగా ఉండాలంటే ప్రశాంతమైన నిద్ర కూడా చాలా ముఖ్యం. మంచి నిద్ర మీ మానసిక, శారీరక ఆరోగ్యానికి చాలా అవసరం. మీరు రాత్రిపూట సరిగ్గా నిద్రపోకపోతే మీ దినచర్యలో కొన్ని మార్పులు చేసుకోవడం మంచిది. కాబట్టి, అవెంటో ఇప్పుడు తెలుసుకుందాం..



**నిర్ణీత సమయంలో పడుకోండి**

మీ శరీరానికి ఒక నిర్దిష్ట దినచర్య చాలా అవసరం. క్రమం తప్పకుండా, ప్రతి రోజు ఒకే సమయంలో పడుకోవడం, నిద్రలేవడం అలవాటు చేసుకోండి.

స్క్రీన్ సమయాన్ని పరిమితం చేయండి

పడుకునే ముందు మొబైల్ ఫోన్, టీవీ లేదా ల్యాప్‌టాప్ ఉపయోగించడం వల్ల నిద్ర హార్మోన్ అయిన మెలటోనిన్ ప్రభావితం అవుతుంది. పడుకునే ముందు పుస్తకం చదవడం లేదా డైరీ రాయడం వల్ల మీకు నిద్ర బాగా పడుతుంది.

**విశ్రాంతి వాతావరణాన్ని సృష్టించండి**

మంచి నిద్ర కోసం ప్రతిరోజు లైట్లు ఆఫ్ చేసి పడుకోండి. అలాగే, మృదువైన సంగీతాన్ని కూడా వినవచ్చు. ఇలా చేయడం వల్ల ప్రశాంతంగా నిద్రపోతారు. ఈ రకమైన వాతావరణం మీ మెదడుకు విశ్రాంతి, నిద్ర సమయం అని సంకేతాలు ఇస్తుంది.

**పగటిపూట ఎక్కువగా నిద్రపోకండి**

పగటిపూట కొద్దిసేపు పడుకోవడం ఆరోగ్యానికి మంచిదే. కానీ, ఎక్కువసేపు లేదా తప్పుడు సమయంలో నిద్రపోవడం వల్ల రాత్రిపూట మీ నిద్రపై ప్రభావం పడుతుంది. కాబట్టి, పగటి నిద్రను సరిగ్గా ప్లాన్ చేసుకోండి.


**కెఫిన్ కు దూరంగా ఉండండి**

కెఫీన్ మీ ఏకాగ్రత, శక్తిని పెంచుతుంది. కాబట్టి, నిద్రపోయే ముందు టీ, కాఫీ, ఎనర్జీ డ్రింక్స్ వంటివి తాగకపోవడమే మంచిది.

## రోడ్డు పక్కన జ్యూస్ తాగుతున్నారా..

తెలిస్తే షాక్ అవుతారు..

వేసవిలో చాలా మంది ఎక్కువగా ఫ్రూట్ జ్యూస్ లను తాగుతుంటారు. ఎందుకంటే, ఇవి శరీరానికి ఎంతో ఉపశమనం కలిగిస్తాయి. అంతేకాకుండా, అవసరమైన పోషకాలను కూడా అందిస్తాయి. పుచ్చకాయ, మామిడి, ద్రాక్ష, నారింజ, ఇతర పండ్ల రసాలను కూడా ఈ సీజన్‌లో ఎక్కువగా తీసుకంటారు. అయితే, చాలా మంది ఎక్కువగా రోడ్డు పక్కన అమ్మే జ్యూస్ లను తాగుతుంటారు. కానీ, అలా రోడ్డు పక్కన ఉన్న ఫ్రూట్ జ్యూస్ తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



**కడుపు సంబంధిత సమస్యలు**

రోడ్డు పక్కన ఉన్న ఫ్రూట్ షాప్‌లో జ్యూస్ తాగితే వాటి వల్ల కడుపు సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే, రోడ్డుపై వెహికిల్స్ అదే పనిగా తిరుగుతుంటాయి. దాని నుండి వచ్చే దుమ్ము, ధూళి పక్కనే ఉన్న ఫ్రూట్స్‌పై పడే ప్రమాదం ఉంది. అంతేకాకుండా, షాప్ నిర్వహకులు ఏ మాత్రం పరిశుభ్రత లేకుండా, నాణ్యత లేకుండా కూడా జ్యూస్ తాయారు చేసే అవకాశం ఉంటుంది. వాటిని మనం తీసుకోవడం వల్ల మోషన్స్, ఇన్‌ఫెక్షన్‌లు వచ్చే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, రోడ్డు పక్కన ఉన్న షాప్‌లో జ్యూస్ తాగేటప్పుడూ జాగ్రత్తగా ఉండండి.

**జాగ్రత్తగా ఉండాలి**

వేసవిలో ఇటువంటి సున్నితమైన విషయాలను నిర్లక్ష్యం చేయడం వల్ల డీహైడ్రేషన్, ఎలక్ట్రోలైట్ అసమతుల్యత లేదా తీవ్రమైన సమస్యలు వస్తాయి. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఇది ప్రమాదకరం. అలాగే, పేగు సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే అధిక ఉష్ణోగ్రతల వద్ద బ్యాక్టీరియా త్వరగా పెరుగుతుంది. ఉష్ణోగ్రతలు పెరిగేకొద్దీ, నీరు, ఆహారం ద్వారా సంక్రమించే వ్యాధులు పెరుగుతాయి. పండ్ల రసాలు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ, వాటిని సరిగ్గా కడిగి తయారు చేసుకోవాలి. లేదంటే వాటిపై చల్లబడే రసాయనాలు ప్రమాదకరంగా మారవచ్చు. మరీ ముఖ్యంగా, రోడ్డు పక్కన వ్యాపారులు పరిశుభ్రత పాటించాలి. దీనివల్ల ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయి.

## చెరకు రసం ఎంతకాలం నిల్వ ఉంటుందో తెలుసా..

వేసవిలో అందరూ అమితంగా ఇష్టపడే ఆరోగ్యకరమైన పానీయాలలో చెరకు రసం ఒకటి. ఇది శరీరాన్నివెంటనే చల్లబరచి ఉత్సాహాన్ని నింపుతుంది. అంతేకాకుండా హైడ్రేటెడ్‌గా ఉంచే, శక్తినిచ్చే అనేక పోషకాలు ఇందులో పుష్కలంగా ఉంటాయి. కానీ, చెరకు రసం వెంటనే తాగమని ఎందుకు చెబుతారో మీకు తెలుసా? దానిని ఎందుకు నిల్వ చేయరు? అది చెడిపోవడానికి ఎంత సమయం పడుతుంది? చెరకు రసం గురించి తక్కువ మందికే తెలిసిన వాస్తవాలేంటి? ఈ ప్రశ్నలకు సమాధానం ఈ కథనంలో..

**చెరకు రసం తాజాగానే తాగాలా?**

చెరకు రసం తీసిన వెంటనే దానిలో ఆక్సిడేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. అంటే దాని రుచి, రంగు, పోషకాలు వేగంగా మారడం ప్రారంభిస్తాయి. కాబట్టి, తాజాగా తాగడం మంచిది.

**చెడిపోవడానికి ఎంత సమయం పడుతుంది?**

చెరకు రసం 15 నుంచి 20 నిమిషాల్లోనే రంగు మారడం ప్రారంభమవుతుంది. ముఖ్యంగా వేసవిలో గంటలోనే చెడిపోతుంది. అందుకే దీన్ని తయారు చేసి వెంటనే తాగాలి.

**ఎందుకు నిల్వ చేయరు?**

చెరకు రసంలో సహజ చక్కెర పుష్కలంగా ఉంటుంది. ఇది బ్యాక్టీరియా వేగంగా పెరిగేందుకు అనువైన పదార్థం. మీరు నిల్వ చేయడానికి ప్రయత్నించినా అది త్వరగా పులిసి పుల్లగా లేదా విషపూరితంగా మారుతుంది.

**ఫ్రిజ్‌లో ఉంచవచ్చా?**

కాసేపు ఆగి తాగాలి అని భావిస్తే చెరకు రసాన్ని 30-40 నిమిషాలకు మించి ఫ్రిజ్‌లో ఉంచకండి. ఆ సమయానికే రుచి చెడిపోయి పోషకాలు తగ్గిపోవచ్చు. కానీ, హానికరం కాదు.

**త్వరగా ఆక్సీకరణం చెందడానికి కారణం?**

చెరకు రసంలో ఉండే ఎంజైమ్‌లు, చక్కెర వాతావరణంతో అనుసంధానం అయిన వెంటనే ఆక్సిజన్‌తో చర్య జరుపుతాయి. దీని కారణంగా దాని రంగు గోధుమ రంగులోకి మారడం మొదలవుతుంది.

**ఐస్ వేయడం మంచిదేనా?**

చెరకు రసానికి ఐస్ జోడించడం వల్ల చల్లగా ఉండి ఆక్సిడేషన్ ప్రక్రియ నెమ్మదిస్తుంది. కానీ అది పరిమిత కాలం వరకు మాత్రమే సురక్షితంగా ఉంటుంది.

**ఏ వ్యాధులకు ప్రయోజనకరం?**

కామెర్లు, అలసట, మూత్ర సంబంధిత సమస్యలు, డీహైడ్రేషన్ సమస్యలు ఉన్నవారికి చెరకు రసం అద్భుత ఔషధం. ఇది కాలేయాన్ని కూడా డీటాక్సిఫై లేదా శుద్ధి చేస్తుంది.

**ప్లాస్టిక్ సీసాలలో ఎందుకు నిల్వ చేయకూడదు?**

ప్లాస్టిక్‌లో ఉంచడం వల్ల రసం రుచి, నాణ్యతపై ప్రభావం పడుతుంది. ఇందులోని పదార్థాలు ప్లాస్టిక్ తో రసాయన చర్య జరిపేందుకు కారణవుతాయి.

**నిమ్మకాయ, అల్లం జోడించడం అవసరమా?**

నిమ్మకాయ, అల్లం కలపడం వల్ల రుచి బాగా ఉండటమే కాకుండా ఆక్సిడేషన్ ప్రక్రియ కూడా నెమ్మదిస్తుంది.

**తాగడానికి ఉత్తమ సమయం ఏది?**

ఉదయం ఖాళీ కడుపుతో లేదా మధ్యాహ్నం భోజనానికి ముందు చెరకు రసం తీసుకోవడం వల్ల చాలా ప్రయోజనకరం. ఇలా చేస్తే శరీరానికి శక్తి దక్కుతుంది. జీర్ణక్రియను మెరుగుపడుతుంది.

## ఛాతీలో మంట వేధిస్తుందా?

ఏం తిన్నా ఛాతీలో మంట వేధిస్తుంటే దాన్ని అసిడిటీగానే పరిగణించాలి. అయితే ఈ సమస్యను అధిగమించగలిగే యోగాసనాలు ఉన్నాయి. అవేంటంటే....

**మార్జారియాసనం**

వెన్ను, పొత్తికడుపు మీద ప్రభావం చూపించే ఆసనమిది. జీర్ణవ్యవస్థకు రక్తప్రసరణను పెంచి, జీర్ణసంబంధ అవయవాలకు ఈ ఆసనంతో వ్యాయామం దక్కుతుంది. సున్నితమైన మర్దన జరిగి జీర్ణవ్యవస్థ క్రమబద్ధమై, అసిడిటీ నుంచి విముక్తి లభిస్తుంది.

- ఈ ఆసనం ఎలా వేయాలంటే.....
- చేతులు, మోకాళ్ల మీద బల్ల ఆకారంలో నేల మీద కూర్చోవాలి.
- ఈ భంగిమలో మోకాళ్లు అరడుగు దూరంలో, చేతులు నిటారుగా నేల మీద ఆనించి ఉంచాలి.
- ఊపిరి పీల్చుతూ, తలను నెమ్మదిగా పైకి లేపి వెనక్కి వాల్చాలి.
- ఇలా చేస్తూ వీపును పైకి లేపి విల్లు ఆకారంలో వంగాలి.
- ఈ భంగిమలో కొన్ని క్షణాలు ఉండి, నెమ్మదిగా వెన్ను వంచుతూ, ఊపిరి వదులుతూ పూర్వ స్థితికి రావాలి.

**అధోముఖశవాసనం**

ఆ ఆసనంలో శరీర బరువు చేతులు, కాళ్లపై పడుతుంది. ఈ ఆసనంతో పొత్తికడుపులోకి ప్రాణవాయువు వెళ్లి అసిడిటీ అదుపులోకి వస్తుంది. ఈ ఆసనం వేయడం కూడా సులువే! దీన్ని ఎలా వేయాలంటే....

- చేతులు, కాళ్ల ఆసరాతో శరీరాన్ని బల్ల ఆకారంలో వంచాలి.
- ఊపిరి వదులుతూ నడుమును పైకి లేపి, చేతులు, కాళ్లు నిటారుగా ఉంచాలి.
- చేతులు, భుజాలకు, కాళ్లు, తుంటికి సమాంతరంగా ఉండాలి. కాలి బొటనవేళ్లు ముందుకు ఉండాలి.
- ఇప్పుడు చేతులు నేల మీద బలంగా తాకిస్తూ, తలను వంచాలి. ఈ భంగిమలో చెవులు చేతులను తాకాలి.
- ఈ భంగిమలో కొన్ని క్షణాలు ఉండి, మోకాళ్లను వంచి, శరీరాన్ని పూర్వ స్థితికి తీసుకురావాలి.
- ఈ ఆసనం శరీరానికి స్వాంతన కలిగించి, జీర్ణవ్యవస్థకు విశ్రాంతిని అందిస్తుంది.

# చిత్రోదయం

## సింగిల్ సినిమాకి వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది: వెన్నెల కిషోర్

కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు, ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ సమ్మర్ సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ సింగిల్. కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు. వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మించారు. మే 9న థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా వెన్నెల కిషోర్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు. మనం చికెన్ బిర్యాని తిన్నప్పుడు అప్పుడప్పుడు లివర్ పీస్ వస్తుంది. అది బిర్యాని కి ఒక టేస్ట్ ని తీసుకొచ్చిందనే ఫీలింగ్ వస్తుంది. ఇందులో నా క్యారెక్టర్ కూడా అలాంటిదే (నవ్వుతూ). డైరెక్టర్ రాజ్ చాలా మంచి పర్సన్. శ్రీ విష్ణు చాలా స్పాంటీనియస్ గా డైలాగ్స్ ని ఇంప్రవిజ్ చేసేస్తారు. దానికి పక్కన అంతే స్పాంటేనియస్ గా రియాక్షన్ ఇచ్చే యాక్టర్ ఉండాలి. అలాంటి స్పాంటేనియస్ క్యారెక్టర్ కి నేనైతే కరెక్ట్ అని డైరెక్టర్ భావించారు. అందుకే శ్రీ విష్ణు ఉండే ఫ్రేంలో వెన్నెల కిషోర్ ఉండాలని ఆయన ముందే ఫిక్స్ అయ్యారు. ఈ సినిమా కథ విన్నప్పుడే చాలా హిలేరియస్ గా అనిపించింది. భాను నందు ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. అదే ఎంటర్టైన్మెంట్ స్క్రీన్ మీదకు వచ్చింది. సినిమాని థియేటర్స్ లో చాలా ఎంజాయ్ చేస్తున్నారు. నిజంగా నా సినిమా నేను స్క్రీన్ మీద చూసుకోలేను. కానీ ఈ సినిమా థియేటర్లో ఆడియన్స్ తో కలిసి చూసినప్పుడు ఆడియన్స్ రెస్పాన్స్ నాకు చాలా ఆనందం ఇచ్చింది. కామెడీ పాత్రలని ఎంచుకునే అంత వెర్సటాలిటీ ఇప్పుడు లేదు. ముందు రైటర్స్ ని మనం చాలా ఎంకరేజ్ చేయాలి. రైటర్స్ కొత్త కొత్త ఆలోచనలతో వస్తేనే



కామెడీ పాత్రలు కూడా కొత్త వస్తాయి. చాలాసార్లు మనకి రెగ్యులర్ పాత్రలే వస్తుంటాయి. కానీ దాన్ని మనం ఓన్ చేసుకొని అందులోనే ఏదో ఒక యూనిక్నెస్ ని ప్రజెంట్ చేసేలా ప్రయత్నం చేస్తుంటాను. నావల్ల ఒక సీన్ ముందుకెళ్లడం నాకు గొప్ప ఆనందం ఇస్తుంది. మన ప్రపంచం కానీ ఒక ప్రపంచంలోకి ఎంటర్ అయ్యి అక్కడ అలరించే పాత్రలు చేయడం నాకు ఇష్టం. ఉదాహరణకు గీతగోవిందం అమీతుమీ చిత్రాల్లో చేసిన పాత్రలు నాకు బాగా ఇష్టం. ఇప్పుడు కంటెంట్ విపరీతంగా అన్ని ప్లాట్ఫామ్స్ లోనూ ఉంది. రీల్స్ ఓపెన్ చేస్తేనే బోలెడు కామెడీ వీడియోలు కనిపిస్తాయి. థియేటర్స్ కి వచ్చి ఆడియన్స్ ఎంజాయ్ చేయాలంటే అంతకుమించి ఇవ్వగలగాలి. అలాంటి క్యారెక్టర్ కుదరాలి. అవన్నీ కుదరడం వెరీ బిగ్ చాలెంజ్. నాకు థ్రిల్లర్స్ ఇష్టం. చార్లీ సినిమా తర్వాత మళ్లీ హీరోగా సినిమా చేయలేదు. కథలు వస్తున్నాయి గాని మళ్లీ లవ్ స్టోరీ, పాటలు అంటున్నారు. అవి అంతగా సూట్ కావు. ప్రోపర్ కామెడీ కథ కుదిరితే తప్పకుండా చేస్తాను. బ్రహ్మానందం మీరు తన వారసుడని చెప్పడం.. అది ఆయన ప్రేమతో అన్నమాట. ఏదో నాకు కొంత బూస్టప్ ఇవ్వడానికి ఆ మాట అభిమానంతో చెప్పినదే. నాకు డ్రీమ్ రోల్స్ అంటూ ప్రత్యేకంగా లేవు. దూకుడు సినిమా తర్వాతే నా డ్రీమ్ రోల్ అయిపోయింది. మహేష్ బాబు పక్కన అంతా మంచి క్యారెక్టర్ చేయడం నిజంగా డ్రీమ్ రోల్. ఇప్పుడు చేస్తుందంతా బోనస్. నేను చాలా ఎంజాయ్ చేస్తున్నాను. ఫేవరెట్ క్యారెక్టర్స్ చాలా ఉన్నాయి. అయితే జీవితాంతం గుర్తుండిపోయేవి వెన్నెల, బిందాస్, దూకుడు. గీతా ఆర్ట్స్ లో అరవింద్ అనే క్యారెక్టర్ చేయమన్నప్పుడు చాలా లక్కీగా ఫీల్ అయ్యాను.

## 'వీర చంద్రహాస' ట్రైలర్ లాంచ్



కంచి కామాక్షి కోల్కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్పై ఎమ్వీ రాధాకృష్ణ తెలుగులో విడుదల చేస్తున్న కన్నడ చిత్రం 'వీర చంద్రహాస్'. మంచి టేస్ట్ ఉన్న ప్రొడ్యూసర్గా రాధాకృష్ణకు గుర్తింపు ఉంది. గతంలో శివరాజ్ కుమార్ నటించిన 'వేద', ప్రజ్వల్ దేవరాజ్ నటించిన 'రాక్షస' చిత్రాలను తెలుగులో రిలీజ్ చేసిన ఆయన.. తాజాగా 'వీర చంద్రహాస' తెలుగు రైట్స్ను దక్కించుకున్నారు. అతి త్వరలో తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. కేజీయఫ్, సలార్ లాంటి యాక్షన్ చిత్రాలకు సంగీతం అందించి మ్యూజిక్ డైరెక్టర్గా ఒక సంచలనం సృష్టించిన రవి బస్రూర్.. 'వీర చంద్రహాస' చిత్రంతో దర్శకుడిగా కూడా సత్తా చాటుతున్నారు. ఆయన దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్ర పోషించగా, శిథిల్ శెట్టి, నాగశ్రీ జిఎస్, ప్రసన్న శెట్టిగార్ మందార్తి, ఉదయ్ కడబాల్, రవీంద్ర దేవాడిగ, నాగరాజ్ సర్వెగర్, గుణశ్రీ ఎం నాయక్, శ్రీధర్ కాసర్కోడు, శ్వేత అరెహోల్, ప్రజ్వల్ కిన్నాల్ ప్రధాన పాత్రలు పోషించారు. కన్నడ అగ్ర నిర్మాణ సంస్థ హొంబలే ఫిల్మ్స్ సమర్పణలో ఓంకార్ మూవీస్ బ్యానర్పైఎన్ ఎస్ రాజ్కుమార్ నిర్మించారు. ఏప్రిల్ 18న కన్నడలో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ టాక్ను సొంతం చేసుకుంది. దీంతో ఈ మూవీ తెలుగు రిలీజ్ కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. శుక్రవారం ఈ మూవీ తెలుగు వెర్షన్ ట్రైలర్ను మాస్ కా దాస్ విశ్వక్ సేన్ సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా విశ్వక్ సేన్ మాట్లాడుతూ "వీర చంద్రహాస' టైటిల్తో పాటు ట్రైలర్ కూడా చాలా ఇంట్రెస్టింగ్గా ఉంది. రవి బస్రూర్ మల్టీ టాలెంట్ ఉన్న వ్యక్తి. ఇప్పటి వరకు ఆడియెన్స్ను తనదైన సంగీతంతో అలరించగా, డైరెక్టర్గా గానూ తానెంటో ప్రూవ్ చేశారు. ఎమ్వీ రాధాకృష్ణ గారు ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తుండటం చాలా ఆనందంగా ఉంది. టీమ్ అందరికీ ఆల్ ద బెస్ట్' అని చెప్పారు.

### ట్రైలర్ విషయానికొస్తే..

వీర చంద్రహాస అనేది 'మహాభారతం'లోని అశ్వమేధిక పర్వంలోని కథ. ఇది ఒక అనాథ కుర్రాడి యొక్క గొప్ప కథను చెబుతుంది. పరాక్రమవంతుడు, సద్గుణవంతుడు వీర చంద్రహాసుడు అవుతాడు. సినిమా చరిత్రలో మొట్టమొదటిసారిగా యక్షగానం వెండితెరపై పూర్తి వైభవంతో రావడం ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్పీరియెన్స్ ఇచ్చేలా ట్రైలర్ను కట్ చేసిన తీరు సినిమాపై అంచనాలు పెంచుతోంది.

## 'బద్మాషులు' జూన్ 6న రిలీజ్




మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ లీడ్ రోల్స్ లో శంకర్ చేగూరి దర్శకత్వంలో రూపొందున్న హిలేరియస్ ఎంటర్టైనర్ 'బద్మాషులు'. తార స్టోరీ టెల్లర్స్ బ్యానర్ పై బి. బాలకృష్ణ, %జ%.రామ శంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఈ సినిమా ఫస్ట్ లుక్ మరియు టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది.

సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న బద్మాషులు చిత్రం జూన్ 6న థియేటర్స్ లో గ్రాండ్ గా విడుదల కాబోతోంది. దీపా ఆర్ట్స్ ఈ సినిమాను థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ పాత్రలు విశేషంగా, రూరల్ రూటెడ్ కథ, కథనం, కామెడీ చాలా ఆర్గానిక్ గా ఈ చిత్రాల్లో ఉండబోతున్నాయి, డైరెక్టర్ శంకర్ చేగూరి టేకింగ్ చాలా రిఫ్రెషింగ్ గా అన్ని వర్గాల ఆడియన్స్ కు కనెక్ట్ అయ్యే విధంగా ఉండబోతోంది.ఇది మన ఊరి కథ అనే విధంగా ఈ చిత్రంలో పాత్రలు చాలా సహజంగా ఉంటాయి, డైరెక్టర్ శంకర్ చేగూరి వంద శాతం జనాలను రెండు గంటలు నవ్వించాలి అనే ఉద్దేశ్యంతో బద్మాషులు చిత్రాన్ని తెరకెక్కించారు.

# క్రీడోదయం

## హాజిల్‌వుడ్‌కు గాయం

**తిరిగి రావడం కష్టమే!.. ఆర్సీబీకి ఎదురుదెబ్బ**



బెంగళూరు: ఐపీఎల్-18లో సమిష్టి ప్రదర్శనతో టైటిల్ రేసులో ఒకటిగా ఉన్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)కు ఎదురుదెబ్బ తగిలింది. టోర్నీలో ఇప్పటివరకూ బెంగళూరు విజయాల్లో కీలకపాత్ర పోషించిన స్టార్ పేసర్ జోష్ హాజిల్‌వుడ్ గాయంతో టోర్నీ మొత్తానికి దూరమవనున్నట్టు తెలుస్తున్నది.ఈనెల 3న చిన్నస్వామి స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచ్‌కు ముందు భుజం గాయంతో తప్పుకున్న హాజిల్‌వుడ్.. బీసీసీఐ ఈ లీగ్‌ను వారం రోజుల పాటు వాయిదా వేయడంతో ఆస్ట్రేలియాకు వెళ్లిపోయాడు. ఈ ఆసీస్ పేసర్ ఇంకా పూర్తిస్థాయిలో కోలుకోకపోగా వచ్చేనెలలో ఆ జట్టు.. దక్షిణాఫ్రికాతో కీలకమైన వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ ఆడనున్న నేపథ్యంలో క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) అతడిపై రిస్క్ తీసుకోదలుచుకోకూడదన్న అభిప్రాయంలో ఉంది. దీంతో అతడు తిరిగి రావడం కష్టమేనని ఆర్సీబీ వర్గాలు చెబుతున్నాయి.

## దోహా డైమండ్ లీగ్‌లో నీరజ్.. బరిలో ముగ్గురు భారత అథ్లెట్లు..!

భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల కారణంగా ఎన్సీ క్లాసిక్ )ను వాయిదా వేసిన నీరజ్ చోప్రా (%చీవవత్శుయ పతిష్మాత్మక దోహా డైమండ్ లీగ్ (%ఖుఅఎశీఅఎ వామ్రుస్త్రబవ%)లో బరిలోకి దిగుతుఎష్నాడు. ఇప్పటికే ఈ లీగ్‌లో రెండు పతకాలు కొల్లగొట్టిన నీరజ్.. టైటిల్‌పై గురి పెట్టాడు. మే 16న ఈ టోర్నీ మొదలవ్వనున్న ఈ పోటీల్లో బడిసె వీరుడితో పాటు భారత్‌కు చెందిన మరో ముగ్గురు పాల్గొననున్నారు.

జావెలిన్ త్రోలో కిశోర్ జెనా తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాడు. నిరుడు 9వ స్థానంతో నిరాశపరిచిన అతడు పతకంపై కన్నేశాడు. జాతీయ రికార్డు నెలకొల్పిన గల్వీర్ సింగ్ 5 వేల మీటర్ల పరుగులో.. మహిళల విభాగంలో పరుల్ చౌదరీ 3000 మీటర్ల స్టీపుల్ ఛేజ్‌లో బరిలోకి దిగుతున్నారు.

### 88.67 మీటర్ల దూరం



జావెలిన్ త్రోలో రికార్డు బద్దలు కొడుతున్న నీరజ్ గత రెండేళ్ల నుంచి ఇఞ ఫామ్‌లో ఉన్నాడు. డైమండ్ లీగ్ 2023లో ఈటెను 88.67 మీటర్ల దూరం విసిరి టైటిల్ సాధించాడు నీరజ్. నిరుడు 88.36 మీటర్ల దూరంతో రెండో స్థానంలో నిలిచాడు. అయితే.. ఈసారి 90 మీటర్ల మార్కుతో టైటిల్ సాధించాలనే కసితో ఉన్నాడు నీరజ్.కానీ, ఈసారి కూడా అతడికి ఒలింపిక్ కాంస్య పతక విజేత అండర్సన్ పీటర్స్ (గ్రెనెడా), 2024 విన్నర్ జాకబ్ వాడ్లెక్(చెక్ రిపబ్లిక్)లతో గట్టి పోటీ ఎదురయ్యే అవకాశముంది. జర్మనీ అథ్లెట్లు జులియన్ వెబర్, మాక్స్ డెహ్నింగ్, జులియస్ యెగో(కెన్యా), రొడెరిక్ డీన్(జపాన్)లు పాల్గొంటున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609